శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## వివిధ శాఖల వారంతపు నివేదికపై అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త** జిల్లాలో బలహీనంగా ఉన్న చెరువులు, కాలువ కట్టలకు వెంటనే మరమ్మత్తులు చేసి, భారీ వర్షాలు, వరదలు సంభవిస్తే ధీటుగా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ జిల్లా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్‌లో రెవెన్యూ ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు, మ్యూటేషన్లు, గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు, ఎటువంటి ఆధారాలు లేని ఎస్టీలకు బర్త్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డుల మంజూరు, ఉపాధి హామీ పనిదినాల పెంపు, తదితర అంశాలపై సబ్ కలెక్టరు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫిరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఆయకట్టుకు సంబంధించిన స్థానికతను నిర్ధారించేందుకు మండల స్థాయి తహశీల్దార్, ఇరిగేషన్ ఏఇ, వ్యవసాయ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. సంబంధిత రికార్డులను పరిశీలించి పాత ఆయకట్టును తొలగించడం, కొత్తగా వచ్చిన దానిని జమ చేయడం తదితర పనులు పూర్తి చేసి పూర్తిస్థాయి నివేదిక తయారు చేసేందుకు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం ఇతర జిల్లాలో సంభవించిన వరదలను దృష్టిలో పెట్టుకొని, జిల్లాలో బలహీనంగా ఉన్న చెరువులు, కాలువ కట్టలకు వెంటనే మరమ్మత్తులు చేసి, భారీ వర్షాలు, వరదలు సంభవిస్తే ధీటుగా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలన్నారు. జిల్లాలోని ఏదైనా ప్రాంతంలో డ్యామేజీలు గాని ఇతరత్రా ఏదైనా సంభవిస్తే, వెంటనే సంబంధిత మండల తహశీల్దార్లు జిల్లా కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్‌కు తెలియపరచాలన్నారు. అందరు అధికారులు క్రియాశీలకంగా పని చేస్తూ ఎక్కడా మానవ నష్టం సంభవించకుండా చూడాలన్నారు. హౌసింగ్‌కు సంబంధించి స్టేజ్ కన్వర్షన్లకు కృషి చేయాలన్నారు. రెవెన్యూలో ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ల మంజూరు, మ్యూటేషన్ ట్రాన్సాక్షన్లపై తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎటువంటి కారణాలు లేకుండా అప్లికేషన్లు తిరస్కరణ చేయవద్దన్నారు. రిఓపెన్ చేసిన అర్జీలను నిశితంగా పరిశీలించి అవసరమైన సందర్భంలో ఆయా అర్జీదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామ పంచాయితీల్లో కొత్తగా రిజిస్ట్రేషన్ చేసిన డ్రైనేజీ పనులను వెంటనే శుభ్రపరచాలన్నారు. పంచాయితీల్లో ఓహెచ్ఆర్ ట్యాంకులను శుభ్రపరచడం, జంగిల్ క్లియరెన్స్ చెత్త సేకరణ కార్యక్రమాల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా వున్న ఎస్టీలకు బర్త్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులను ఇప్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఎంపిడిఓలకు ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు ద్వారా ఆధార్ కార్డు లేని ఎస్టీల జాబితాలు పంపినట్లు చెప్పారు. ఈ మేరకు నాన్ అవైలబుల్ సర్టిఫికెటు, అఫిడవిట్ తయారు చేసి దరఖాస్తు చేయించాలన్నారు. అదే విధంగా ఉపాధి హామీ పనిదినాలను బాగా పెంచాలని, హౌసింగ్ పథకంలో ఉపాధి హామీని చేపడితే రెండు విధాలుగా లబ్ధి చేకూరుతుందన్నారు.

## వైఎస్ఆర్ పాలన స్వర్ణయుగం



**కోవూరు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పరిపాలనలో వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టి పేద ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోయారని వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరు లోని మైదీలి సెంటర్‌వున్న దివంగత వైఎస్ఆర్ విగ్రహానికి సోమవారం ఆయన వర్ధంతిని పురస్కరించుకొని పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక పథకాలు ప్రవేశపెట్టి స్వర్ణయుగాన్ని గుర్తు చేశారని అన్నారు. అటువంటి మహానేతను స్మరించుకోవడం తామ అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. మరలా వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని నాయకులు, కార్యకర్తలు ఎవ్వరు డీలా పడవద్దని అన్నారు. అంతకముందు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుబ్బారెడ్డి, మండలపరిషత్ ఉపాధ్యాక్షులు నరసింహారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు శ్రీలత, సర్పంచ్‌లు రమణారెడ్డి, లక్ష్మీకుమారి, పార్టీ నేతలు అనూప్‌రెడ్డి, జుబేర్‌బాషా, గాజుల మల్లికార్జున, జానాగౌడ్, శ్రీదర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి తదితరులున్నారు.

## దేశ వ్యాప్తంగా ఆర్‌బిఐ 90 క్విజ్ పోటీ నిర్వహణ
## క్విజ్ పోటీల పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త** భారతదేశంలోని గుర్తింపు పొందిన కళాశాలల్లో ఏదైనా స్ట్రీమ్‌లో ఉన్న అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం ఆర్‌బిఐ దేశ వ్యాప్తంగా ఆర్‌బిఐ 90 క్విజ్ పోటీని నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో క్విజ్ పోటీల పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్విజ్ పోటీ యొక్క లక్ష్యం ఆర్థిక వ్యవస్థ దానిలో ఆర్‌బిఐ పాత్ర గురించి సాధారణ అవగాహన పెంచడం, యువతలో బాధ్యతాయుతమైన ఆర్థిక ప్రవర్తనను ప్రోత్సహించడం క్విజ్ పోటీల లక్ష్యమన్నారు. పోటీని సంబంధించిత కళాశాలల అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులతో బహుళ ఎంపిక ప్రశ్నలు ఆన్‌లైన్‌లో దేశ వ్యాప్తంగా నిర్వహించబడతాయన్నారు. ఎల్‌డిఎం ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ క్విజ్ పోటీలో పాల్గొనే వారు 1.9.2024 నాటికి 25 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు కలిగి ఉండాలన్నారు. ఇద్దరు సభ్యులు క్విజ్ పోటీలో ఒక జట్టుగా పాల్గొనాలని క్విజ్ పోటీలో పాల్గొనడానికి కళాశాల నుండి అపరిమిత సంఖ్యలో జట్లను నమోదు చేసుకోవచ్చు, అయితే ఒక జట్టులో పాల్గొనే వారి సంఖ్య ఇద్దరికి మాత్రమే పరిమితం చేయబడింది. ఆన్‌లైన్ ఆర్‌బిఐ పోర్టల్‌లో నమోదు ఉచితం. అయితే ఆర్‌బిఐ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, అలాగే క్విజ్ సంస్థతో అనుబంధం ఉన్న ఏజెన్సీలు క్విజ్ పోటీలో పాల్గొనడానికి అర్హులు కాదు. కాలేజీలు ఇప్పటికే ఆర్‌బిఐ పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయి. ఏదైనా కళాశాల వివరాలు పోర్టల్‌లో జాబితా చేయబడకపోతే, పాల్గొనే వారు రిజిస్ట్రేషన్ ప్రక్రియలో కళాశాల వివరాలను నమోదు చేసుకోవచ్చు. క్విజ్ పోటీలో 36 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇంగ్లీష్, హిందీ భాషలలో అందుబాటులో ఉంటాయి. వీటిని విద్యార్థులకు 15 నిమిషాల కాలపరిమితిలో సమాధానమివ్వాలి, దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు 30 నిమిషాలు అందుబాటులో ఉంటాయి. ప్రతి సరైన సమాధానానికి స్కోరింగ్ 1 పాయింట్ ఉంటుంది. తప్పు సమాధానాలకు నెగెటివ్ మార్కింగ్ ఉండదు. క్విజ్‌కు బృందంలో పాల్గొనే వారు ఇద్దరూ ఒకే పరికరంలో కలిసి హాజరుకావచ్చు. ఆన్‌లైన్ పోటీ నుండి అర్హత సాధించిన జట్టుకు వ్యక్తిగతంగా క్విజ్ రాష్ట్ర స్థాయిలో నిర్వహించబడుతుంది. రాష్ట్ర స్థాయి పోటీ నుండి విజేతలు జోనల్ స్థాయిలో, జోనల్ స్థాయిలో విజేతలు జాతీయ స్థాయి ఫైనల్‌కు ప్రాతినిధ్యం వహిస్తారు. క్విజ్‌ని పూర్తి చేయడానికి పట్టే అతి తక్కువ సమయం ఆధారంగా పోటీలో టై పరిష్కరించబడుతుంది. సెకండ్ టై బ్రేక్ కొనసాగితే , సమాధానం ఇచ్చిన క్లిష్టమైన ప్రశ్నల సంఖ్య ఆధారంగా రిజల్యూషన్ ఉంటుంది. రాష్ట్ర స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు వరుసగా రూ. 2 లక్షలు, 1.50 లక్షలు, 1 లక్ష నగదు బహుమతిని అందజేస్తారు. జోనల్ స్థాయి నగదు బహుమతి రూ. 5 లక్షలు, రూ. 4 లక్షలు, రూ. 3 లక్షలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల విజేతలకు అందజేస్తారు. జాతీయ స్థాయి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా రూ. 10 లక్షలు, రూ. 9 లక్షలు, రూ. 8 లక్షలు, రూ. 6 లక్షలు. లాగిన్ హెచ్‌టిటిపిఎస్://డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఆర్‌బిఐ90 క్విజ్.లో/ఎఫ్ఏక్యూలు; అభ్యాసం కోసం: హెచ్‌టిటిపిఎస్://డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఆర్‌బిఐ90 క్విజ్.ఇన్/ ప్రాక్టీస్ - క్విజ్. కావున ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరులో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు అభ్యసిస్తున్న డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్, నర్సింగ్ విద్యార్థులు, ఇతర కళాశాలల విద్యార్థులు అందరూ పాల్గొనవల్సిందిగా కోరుతున్నారు. కళాశాలల అధ్యాపకులు, యాజమాన్యం పాల్గొనే వారి నమోదు పై ప్రత్యేక ఆసక్తి చూపాలని, క్విజ్ పోటీలలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొనేలా చూడాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న, జిల్లా పంచాయితీ అధికారి సుస్మిత, జిల్లా పరిషత్ సిఇఓ కన్నమనాయుడు, ఎల్‌డిఎం ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, సెప్టెంబర్2 ప్రభాతవార్త:** సోమశిల జలాశ యానికి సోమవారం సాయంత్రానికి 22,950క్యూసెక్కుల వంతున వరదనీరు వచ్చిచేరుతోంది. దీంతో 38.872 టిఎంసిలకు నీటిమట్టం చేరుకుంది. జలాశయం నుంచి దిగువకు ఎస్ఎఫ్‌సి కెనాల్‌కు 5క్యూసెక్కులు, పెన్నా డెల్టాకు 1050క్యూసెక్కులు, కండలేరు వరదకాలువకు 6వేల క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయంలో 93.891మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## సూక్ష్మస్థాయిలో అర్జీలు పరిశీలన : జిల్లా కలెక్టర్



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త** జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సూక్ష్మస్థాయిలో పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు ఇచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించడానికి చర్యలు తీసుకోవలన్నారు. ప్రజా సమస్యల పరిష్కర వేదికలో అర్జీలు రీ ఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు ఇచ్చిన అర్జీలను సరైన కారణం లేకుండా తిరస్కరించవద్దని ఆయన చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కరా వేదికలో 292 అర్జీలు వచ్చాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక వచ్చే ఆర్జీదారులు అర్జీలు వ్రాసుకోలేని వారి కోసం కలెక్టరేట్ వద్ద ఉచితంగా అర్జీలు వ్రాయు కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. అర్జీదారులు ఈ సౌకర్యాన్నీ వినియోగించుకోవాలని ఆయన చెప్పారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న, జిల్లా పరిషత్ సిఈవో కన్నమ నాయుడు, జిల్లా పంచాయితీ అధికారి సుస్మిత, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల పై పశుసంచారాన్ని కట్టడి చేయండి : కమిషనర్ సూర్య తేజ



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** వాహన ప్రమాదాలకు కారణమవుతున్న సంచార పశువులను రోడ్ల పై రానివ్వకుండా కట్టడి చేయాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశం చిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను (పిజిఆర్ఎస్) నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వ హించారు. కమిషనర్ సూర్యతేజ పాల్గొని అర్జీదా రుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అందుకున్న సమస్యలకు సత్వరమే పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగులో ఉన్న ఫిర్యాదులు స్థితిగతులపై విభాగాల వారీగా అధికారులతో సమీక్షించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రస్తుతం అందుకున్న వినతులు పునరావృత్తం కాకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో శాశ్వత పరిష్కారం అందించాలని కమిషనర్ సంబంధిత సెక్షన్ అధికారులకు సూచించారు. కమాండ్ కంట్రోల్ విభాగం సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పారిశుధ్య నిర్వహణ సమస్యలను పరిష్కారించాలని కమిషనర్ సూచించా రు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఇళ్ళల్లో కురిసే వర్షపు నీరు వృదా కాకుండా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు విభాగాల వారీగా ఇంజనీరింగ్ -19, టౌన్ ప్లానింగ్ -17 పబ్లిక్ హెల్త్ -3 రెవెన్యూ -2 పెన్షన్ -2 వెటర్నరీ -7 హౌసింగ్ -5 మొత్తం -55 ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద, ఇంజనీరింగ్ ఎస్. ఈ సంపత్ కుమార్, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ దేవి కుమారీ, మేనేజర్ ఇనాయతుల్లా ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరింటెండెంట్ లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



**మర్రిపాడు , సెప్టెంబర్2ప్రభాతవార్త :** మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి , ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డిలు రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి , ఆయన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ అభిమానులు, వైసిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## మరువలేని మహానేత నివాళి అర్పించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త** నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్‌లో స్వర్గీయ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైసిపి నగర కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ ఒరెడ్డి రాష్ట్రానికి అందించిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి మరణించి 15 సంవత్సరాలు అయినప్పటికీ రాష్ట్ర ప్రజలు ఆయన సేవలను ఇంకా గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. ఫీజు రియంబర్స్మెంట్, ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ, 108, 104 సేవలు లాంటి పథకాలు రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన సంస్కరణల్లో భాగమేనని తెలిపారు. పాలనలో రైతులు, మహిళలు, యువత, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ ఎంతో సంతోషంగా ఉన్నారని, ఆయన పాలన ఒక స్వర్ణయుగమన్నారు. ఆశయాలకు అనుగుణంగా ఆయన తనయుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రజలకు అన్ని విధాల, సంక్షేమ అభివృద్ధి పాలన అందించారని తెలిపారు. వైసిపి అధికారంలోకి రాలేకపోయినప్పటికీ, ఇప్పటికీ ప్రజలు జగన్మోహన్ రెడ్డితోనే ఉన్నారని చెప్పారు. మళ్ళీ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఏలూరు మహేష్, వేనాటి శ్రీకాంత్ రెడ్డి, గుంజి జయలక్ష్మి, నీలి రాఘవరావు, ఓబిలి రవిచంద్ర, కామాక్షి, రామకృష్ణ, మస్తానమ్మ, వైసిపి నాయకులు నేతాజీ సుబ్బారెడ్డి, కొణిదల సుధీర్, మాజీ జంగం కార్పొరేషన్ చైర్ పర్సన్ ప్రసన్న, మాజీ ఏపిసిఓబి చైర్మన్ కొండూరు అనిల్ బాబు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కావలి గరుడ లేఅవుట్‌లో అనాధీన భూమి స్వాధీనంపై అధికారుల కసరత్తు

### కబ్జా కోరల్లో దాదాపు 20 కోట్ల రూపాయల ప్రభుత్వ భూమి





**కావలి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలో 656 సర్వే నెంబరులో 4 ఎకరాల 24 సెంట్ల అనాధీన భూమి కబ్జా కోరల్లో చిక్కుకుంది. ప్రస్తుతం మార్కెట్ విలువను బట్టి దాదాపు 20 కోట్ల రూపాయలు అవుతుందని అధికారుల అంచన. ఈ అనాధీన భూమికు సంబంధించిన వివరాలతో కావలి ఆర్డీవో వి. కె. శీనానాయక్, తహశీల్దార్లు నూతన జిల్లా కలెక్టర్ ఆనంద్ ముందు ఫైల్‌ను వుంచారు. ఈ ఫైల్‌పై అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. టిడిపి పాలనలో ఇటీవల కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్ మున్సిపాల్టీ పరిధిలో కబ్జా కోరల్లో చిక్కుకున్న ప్రభుత్వ భూమి(పోరంబోకు, అనాధీనం) వివరాలను బహిర్గతం చేశారు. ఈ ప్రభుత్వ భూమి ఎవరు ఆధీనంలో వుందో అన్న పేర్లతో వివరాలు విడుదల చేశారు. దీంతో కావలి ఉత్తర శివార్లలోని మద్దూరుపాడు గరుడ లేఅవుట్ బాగోతం బట్టబయలైంది. ఇటీవల రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఈ లేఅవుట్‌ను పరిశీలించారు. ఈ విషయం ముందుగా తెలుసుకున్న ఆ వైసిపి నేత రియల్ ఎస్టేట్ ప్లాట్ల హద్దు రాళ్ల తొలగించేసి భూమిని చదును చేయడంతో అధికారులు అవాక్కయ్యారు. ఈ విషయాన్ని ఎవరు లీక్ చేశారన్న దానిపై విచారణ సాగుతుంది కూడా. గత వైసిపి పాలనలో కావలి నియోజకవర్గాన్ని తన కబంధ హస్తాలలో పెట్టుకుని పాలన సాగించిన ఓ వైసిపి నేత గరుడ లేఅవుట్ పేరుతో నుడా అనుమతి లేని లేఅవుట్‌ను వేశారు. ఒక ఆర్చ్ కూడా నిర్మించారు. గత వైసిపి పాలనలో అధికారులు హస్తలాఘవం చూపించి లేఅవుట్ వేసేలా అనధికార అనుమతులు ఇచ్చినట్లు ప్రచారం సాగుతోంది. ఈ ఆస్తిని దక్కించుకునేందుకు ఈ వైసిపి నేత టిడిపి, జనసేన నేతల చుట్టూ ప్రదక్షణ చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి కబ్జా కోరల్లో చిక్కుకున్న ప్రభుత్వ భూమిని, ఆక్రమించుకున్న కాలువల్ని, స్మశాన వాటికల్ని వెలికి తీసి ప్రభుత్వం స్వాధీనం చేసుకునేలా అధికారులను పురమాయించారు. దీంతో కావలి మున్సిపాల్టీ పరిధిలోని అక్రమ లేఅవుట్లలో ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకునే ఈ కార్యక్రమం సాగుతోంది. గరుడ లేఅవుట్‌లో అనధికార అనుమతులు ఇచ్చిన అధికారులపై వేటు పడుతుందన్న ప్రచారం కూడా సాగుతోంది. ఈ గరుడ లేఅవుట్‌లోని అనాధీన భూమి బాగోతం సాక్షాత్తు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి కూడా వెళ్లిందన్న ప్రచారం కూడా లేకపోలేదు. నూతన జిల్లా కలెక్టర్ ఆనంద్ గరుడ లేఅవుట్ అనాధీన భూమిని స్వాధీనం చేసుకుంటారా లేదా అన్నది వేచిచూడాల్సి వుంది. అయితే ఈ వైసిపి నేత ఎన్డీఏ కూటమిలోని టిడిపి, జనసేన పార్టీలలో చేరి ఆ నేతల్ని ప్రసన్నం చేసుకుని 20 కోట్ల రూపాయల అనాధీన భూమిని పక్కాగా సొంతం చేసుకుంటారా అన్న ప్రచారం రాజకీయ వర్గాలలో జోరుగా సాగుతోంది.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో స్వీకరించిన ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

### పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పి కృష్ణకాంత్ ఆదేశం



**నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పి కృష్ణకాంత్ ఆదేశించారు. మంగళవారం స్థానిక ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరైన ఎస్పికి జిల్లా నలుమూల నుండి ఇచ్చిన ఫిర్యాదిదారుల ద్వారా సుమారు 155 ఫిర్యాదులు అందాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్పి హామీ ఇచ్చారు. వచ్చిన ఫిర్యాదుల్లో వేదాయపాలెం పరిధికి చెందిన మహిళను, సంగంలో టీచర్ అయిన బాల్య స్నేహితుడు శ్రీనివాసులు అనే వ్యక్తి లోన్ ఇప్పిస్తానని చెక్కులు, ప్రామిసారి నోట్స్ తీసుకొని, లోన్ ఇప్పించకుండా, అసభ్యకరమైన మెసేజ్‌లు పెడుతూ, చెడుగా ప్రచారం చేస్తూ, తప్పుడు కేసులు పెడతానని బెదిరిస్తూ, తనకు నచ్చినట్లు చేయాలని వేధిస్తున్న శ్రీనివాసులుపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బాధితురాలు ఫిర్యాదు చేయగా, వెంటనే చర్యలు తీసుకోవాలని వేదాయపాలెం సిఐని ఆదేశించారు. కొడవలూరు, టిపి గూడూరుకు చెందిన మహిళలు ఇంటి నుండి వెళ్లిపోయారని, ఆచూకీ కనుగొని తెలియజేయాలని కోరగా, వెంటనే సాంకేతికత, అన్ని విధాలుగా శోధించి, ఛేదించి తల్లిదండ్రులకు అప్పగించాలని ఎస్పి ఆదేశించారు. చిన్న బజార్ పరిధికి చెందిన శివ కుమార్ అనే వ్యక్తి నుండి 3.50 లక్షల నగదు తీసుకొని, ప్రభుత్వ శాఖలో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తానని, పొదలకూరు రోడ్‌లోని ప్రవీణ్ కుమార్ విజయవాడకు చెందిన మహేంద్రలు నమ్మించి మోసం చేసారని ఫిర్యాదు చేయగా, వెంటనే విచారించి చర్యలు తీసుకుంటామని హామీలు ఇచ్చారు. బుచ్చి పరిధికి చెందిన మహిళకు సౌదీ వెళ్ళడానికి వీసా ఇప్పిస్తామని నమ్మించి వెంకట శేషారెడ్డి, అతని భార్య రమాదేవి మోసం చేస్తారని, నగదు తిరిగి ఇవ్వటేదని, న్యాయం చేయాలని ఫిర్యాదు చేసారు. ఈ ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్పితో పాటు టౌన్ డిఎస్పి శ్రీనివాస రెడ్డి, రూరల్ డిఎస్పి జి. శ్రీనివాస రావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అట్టహాసంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**మర్రిపాడు, సెప్టెంబర్ 2(ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం డిసిపల్లి గ్రామంలో జనసేన వ్యవస్థాపక అధ్యక్షుడు , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం అట్టహాసంగా జరిగాయి. డిసిపల్లి సెంటర్‌లో నెల్లూరు -ముంబాయి జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. అనంతరం కేక్‌ను కట్‌చేసి జన సేన అభిమానులకు, ప్రజలకు పంచిపెట్టారు. పవన్‌కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి, ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందాలి , జిందాబాద్ పవన్‌కళ్యాణ్ , జిందాబాద్ ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం అంటూ నినాదాలతో డిసిపల్లి సెంటర్ మారుమ్రోగింది. డిసిపల్లి గ్రామ జనసేన , పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్, మెగా కుటుంబ అభిమానులు , డిసిపల్లి యువత ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని అట్టహాసంగా, వైభవంగా జరిగింది.

## ఘనంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**వరికుంటపాడు, సెప్టంబర్2, ప్రభాతవార్త:** ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను వరికుంటపాడు మండల జనసేనపార్టీ అధ్యక్షులు రసూల్ పఠాన్ ఆద్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్‌చేసి స్వీట్లు పంచుకుంటు బాణాసంచా మోతలమధ్య వేడుకలు నిర్వహించారు. అలాగే స్తానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవన్‌కళ్యాణ్ గోత్ర నామాలతోఅర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్బంగ ఆయన మాట్లాడుతు తమపార్టీ అధినేత మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండి ప్రజా సంక్షేమంకోసం కృషిచేయాలని ఆకాంక్షించారు. మరిన్నో ఉన్నత పదవులు అదిరోహించాలని వెంకటేశ్వరస్వామిని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో మండలంలోని వివిద గ్రామాల జనసైనికులు, తెలుగుదేశంపార్టీ నేతలు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు



**కలిగిరి, నవంబర్02, ప్రభాతవార్త;** ఉప ముఖ్యమంత్రి కొణెదల పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు కలిగిరి మండలంలో అట్టహాసంగా నిర్వహించారు. పవన్ కల్యాణ్ జన్మదినాన్ని పురస్కరించు కొని మండల కేంద్రమైన కలిగిరిలో జనసేన మండల అద్యక్షులు బండారు లక్ష్మీన్నారాయణ ఆద్వర్యంలో రక్తదాన శిభిరం, కేకు కటింగు, అన్నదాన కార్యక్రమం, పెద్దఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముక్యఅతిదిగా హాజరైన యంఎల్ఏ కాకర్లసురేష్‌కు ఘన స్వాగతం పలికారు. బాణాసంచాలుపెద్దఎత్తున పేల్చికాకర్లకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కలిగిరి మండలాధ్యక్షులు మెట్టుకూరు శిరీషారెడ్డి, రాష్ట్ర పోలీస్ మౌసింగ్ కార్పోరేషన్ మాజీచైర్మన్ మెట్టుకూరి చిరంజీవిరెడ్డి రక్తదాన శిబిరానికి, జనసేన వేడుకలకు హాజరైనారు. సందర్బంగా సుమారు 70మందికి పైగా జనసైనికులు రక్తదానంచేసి నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో యంఎల్ఏ మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు ఇంత పెదదెత్తున జరగడం ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. పవన్‌కాల్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ స్తాయిలో ఇంత పెద్దఎత్తున నిర్వహించడం ఘర్వించదగ్గ విషయ మన్నారు. అన్నదానం, రక్తదానంచేయించిన మండల పార్టీ అద్యక్షులు లక్ష్మీన్నారాయణను కొని యాడారు. ఈసందర్బంగా ఏర్పాటుచేసిన పవన్ బర్తడేకేక్ కటింగ్‌సమయంలో కూటమినేతలు పాల్గొని తమ ఆనందాలను జనసైనికులతో పంచుకున్నారు. అనంతరం మండల పార్టీ అద్యక్షులు లక్ష్మీన్నారయణ మాట్లాడుతూ పవన్‌కల్యాణ్ పేరుచెబితేనే యువత పరుగెత్తుకుంటూవస్తుందన్నారు. యువత జనసైనికుల ప్రోత్సాహంతో ఇంతపెద్దఎత్తున కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు బొల్లినేని వెంకట రామారావు, బాసింనరిశింహులు నాయుడు, బిజ్జం క్రిష్ణారెడ్డి, చింతంరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, మేడం నరిశింహారెడ్డి, బిజెపి నాయకులు కదిరి రంగారావు, జనసైనికులుపొన్నం నాగేశ్వరరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జలదంకిలో ఘనంగా డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**జలదంకి, సెప్టంబర్2, ప్రభాతవార్త:** రాష్ట్ర ఉపముఖ్య మంత్రి, జనసేప పార్టీ అధినేత కొణిదల పవస కళ్యాణ్ పుట్టినరోజు వుడుకల్ని సోమవారం జలదంకిలో ఘనంగా నిర్వహించారు. ఉదయగిరి నియోజకవర్గ జన సేన సీనియర్‌నేత నిమ్మలపల్లి రామచైతన్య ఆద్వర్యంలో మండల నలుమూలలనుంచి విచ్చేసిన పార్టీ శ్రేణులు, కూటమి నేతలు జయజయ ద్వానాలమధ్య బారీ కేక్‌ను కట్‌చేశారు. స్వీట్లు పంచిపెట్టారు. స్తానక ఆర్‌టిసిబస్టాండ్ ఆవరణలో బాణాసంచాపేలుళ్ళు, అభిమానుల నినాదాల మధ్య కోలాహలంగ సాగిన కార్యక్రమం ఎంతగానో ప్రత్యేకత సంతరించుకొందిమాఅభిమాన హీరో పవన్‌కళ్యాణ్ సినీ రంగంలో ప్రేక్షకుల్లి ఉగ్రూతలూగిస్తు, లక్షలాదిమంది మనసులను దోచుకున్నాడని రామచైతన్య ఈసందర్బంగ కీర్తించాడు. రాజకీయ రంగంలో విశేషంగ రాణించి డిప్యూటి సిఎంగ తన మార్క్ పాలనతో ప్రత్యేకతను చాటుకుంటు కొత్త ఒరవడినిసృష్టిస్తున్నాడని అన్నారు. సాటిలేని పవన్‌కళ్యాణ్ మరెన్నో ఉన్నతపదవులను అలంకరించి ఆంధ్రరాష్ట్రానికి మకుటంలేని మహరాజుగ వెలుగొందాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో జలదంకి ఉపసర్పంచ్ కూరపాటి మాలకొండారెడ్డి, డాక్టర్ నిమ్మకాయల మురళి, జనసేన మండల కన్వీనర్ తోట మురళి, బిజెపి సీనియర్‌నేత చల్లా హనుమారెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు కంచర్ల శరత్‌బాబు, వంటేరు రాకేష్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. గట్టుపల్లిలో జనసేనపార్టీ జండ ఆవిష్కరణ...జలదంకి మండలం గట్టుపల్లిలో సోమవారం జనసేనాని డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ జన్మదినవేకలు ఘనంగా జరిపారు. ఈసందర్బంగ బస్టాండ్ సెంటర్‌లో జనసేనపార్టీ జండాను ఆవిష్కరించారు. కేక్‌ను కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమానికి పార్టీ జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ కోలా విజయలక్ష్మి ముఖ్యఅతిధిగ హారరుకాగ నేతలు కుందుర్తి సుబ్రహ్మమణ్యం, గోపిశెట్టిహేమంత్, ఉదయగిరి నియోజకవర్గ ఐటి విభాగం అధ్యక్షుడు గోళ్ళ వెంగళ్‌రావు, గోపిశెట్టి హరిబాబు, మద్దు చైతన్య, బుట్టి కరిముల్లా తదితర నేతలలతోపాటు పవన్‌కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు



**ఉదయగిరి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని బస్టాండ్ సెంటర్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి భోగినేని కాశీ రావు ఆధ్వర్యంలో కేక్ ని కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు అనంతరం జనసేన పార్టీ ఆధ్వర్యంలో రకతదాన శిబిరాన్ని నిర్వహించారు పేదలకు పండ్లు పంచి పెట్టారు.

## రాష్ట్ర స్దాయి పోటీలలో కూడా పధకం తేవాలి



**కోవూరు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** కోవూరుకి చెందిన రవికుమార్ రాష్ట్ర స్దాయి యోగా పోటీలో కూడా పథకం తేవాలని బిజెపి సీనియర్‌నేత రఘురామయ్య పేర్కున్నారు. కోవూరులోని రత్నం ఆంగ్ల మాద్యం పాఠశాలలో సోమవారం రాష్ట్ర స్దాయి పోటీలకు ఎంపికైన రవికుమార్‌ను శాలువాల పూలమాలతో ఘ నంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ పాఠశాల ఆవరణంలో ప్రతి రోజు ఉదయం 5 .30 గంటల నుండి ఒక్క గంటసేపు శ్రీకష్ణ ద్యానయోగ కేంద్రం వారిచే ఉచితంగా యోగా కార్యక్రమాలను నేర్పిస్తున్నారని అన్నారు. ఈ అవకాశాన్ని కోవూరు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో యోగా గురువులు సురేష్, వెంకటేశ్వర్లు, పి చంద్రతోపాటు నగేష్, వేణురెడ్డి, గోపాల్‌రెడ్డి, తదితరులున్నారు.

## వసుంధరాదేవి సేవలు మరువలేనవి



నెల్లూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త- వైద్యం నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను అభివృద్ధి చేయడంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వసుంధరాదేవి సేవలు మరువలేనివని పలువురు డాక్టర్లు కొనియాడారు. ప్రిన్సిపాల్ పదవీ విరమణ సన్మాన సభను సోమవారం దర్గామిట్టలోని మెడికల్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్థోపెడిక్ విభాగ ప్రొఫెసర్ డాక్టర్ మస్తాన్ భాష మాట్లాడుతూ గతంలో ఒకటి రెండు విభాగాల్లో మినహా మెడికల్ కళాశాలలో ఫీజీ సీట్లు కూడా లేవన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వసుంధరాదేవి బాధ్యతలు చేపట్టాక ఎంసీఐ నిబంధలన్నింటిని పాటించి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం ద్వారా గైనకాలజీ, ఆరోధపెడిక్, మానసిక జనరల్ సర్జరీ, న్యూరాలజీ తదితర పలు విభాగాల్లో ఎంబీబీఎస్ పూర్తి చేసిన విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పీజు సీట్లు సాధించడంలో ప్రిన్సిపాల్ వసుంధరాదేవి కృషి ఎంతో గొప్పదన్నారు. అంతే కాకుండా మెడికల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో తనదైన ముద్ర వేశారన్నారు. అలాంటి వ్యక్తి రిటైర్మెంట్ బాధకరమని అన్నారు. తన శేష జీవితం సుఖమయంగా జరగాలని డాక్టర్లు ఆకాంక్షించారు. వసుంధరాదేవి దంపతులను ఘనంగా సన్మానించి వారితో గ్రూపు ఫొటోలు దిగారు. ప్రొఫసర్ డాక్టర్ నరేంద్ర, డాక్టర్ వీర నారాయణతో పాటు పలువురు మహిళా డాక్టర్లు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకులు



వెంకటాచలం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త డిప్యూటి ముఖ్యమంత్రి కోణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి నియోజకవర్గ జనసేన నాయకులు బోను బోయిన ప్రసాద్ యాదవ్ ఆద్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముత్తుకూరు, టిపి, గూడూరు, మనుబోలు, పోదలకూరు, వెంకటాచలం మండలాల్లో కేక్ కట్ చేసిన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రము, రక్తదాన శిబరాలు నిర్వహించారు. సర్వేపల్లి నియోజక వర్గంలో ఐదు మండలాల్లో ప్రజలకు మొక్కలు పంపిణి చేశారు. అయన మాట్లడుతూ పేద బడుగు వర్గాలు అభివృద్ధి కోసం నిరంతరం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శ్రమిస్తున్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని చేసుకోవాలని ఆకాంక్షించారు.

## విఎస్‌యూలో మెగా ప్లాంటేషన్ కార్యక్రము



వెంకటాచలం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో జాతీయ సేవా పథకం ఆద్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు, సిల్ ఎనర్జీ ఇండియా, లిమిటెడ్ సహకారంతో మెగా ప్లాంటేషన్ కార్యక్రమును చేపట్టారు. ఈకార్యక్రమానికి ఉపకులపతి ఆచార్య ఎస్ విజయభాస్కర్ ముఖ్యఅతిదిగా పాల్గోన్నారు. వీసి మాట్లడుతూ గ్లోబల్ వార్మింగ్ వలన జీవరాసులు మరుగడకి ముప్పు వాటిల్లుతుందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షించాలని కోరారు. సృష్టిలో అమ్మ ప్రేమ ఎంత విలువ అయినదో అలాంటి అమ్మ ప్రేమ మీద ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పెంచాలన్నారు. ప్రధాని పిలుపును సామజీక భాద్యతీగా తీసుకోని మొక్కలు పెంచాలన్నారు. ఎస్‌బి,ఐ రిజనల్ మేనెజర్ అరుణ కుమార్ మాట్లడుతూ 1500 మొక్కలు నాటి వాటిని సంరక్షించడం అనే బృహత్తర కార్యక్రములో పాల్గోనడం సంతోషంగా ఉందిన్నారు. ఇలాంటి కార్యక్రములో తమ వంతు సహయ సహకారం ఉంటుందన్నారు. ఈకార్యక్రములో రిజిస్ట్రార్ సునీత, ప్రిన్సిపాల్ విజయ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విద్యా ప్రభాకర్, సాయి ప్రసాద్‌రెడ్డి, సుజయ్, తదితరులు పాల్గోన్నారు.

## వైయస్సార్ వర్ధంతి వేడుకల్లో నిర్వహించిన వైసీపీ పార్టీ



**ఉదయగిరి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగిరిలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వైయస్సార్సీపీ పార్టీ నాయకులు ట్యాంక్ బండ్ వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ మహానేత వైయస్సార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఎన్నో అద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల ఆర్థిక స్థితిగతులను మార్చివవేశారని అన్నారు ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి 108 ను ప్రవేశపెట్టి నేడు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా జీవించి ఉన్నారని కొనియాడారు అనంతరం ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మోడీ రామంజనేయులు వీరారెడ్డి మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాపూరులో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకులు



**రాపూరు, సెప్టంబరు2, ప్రభాత వార్త** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను సోమవారం రాపూరులో ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా రాపూరు గ్రంధాలయం ముందు వున్న స్వర్గియ వైఎస్ విగ్రహానికి మండల పార్టీ కన్వినర్ పాపకన్ను దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు రొట్టేలు, పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దందోలు వెంకటేశ్వర రెడ్డి, వైస్ యంపీపీ పోలంరెడ్డి పెంచల రెడ్డి, మైనారిటీ నాయకుడు డాక్టర్ ఖాధర్ భాషా, మురళీమోహన్ రెడ్డి, మాదమాల పిచ్చి రెడ్డి, ఎనిమిరెడ్డి రమణా రెడ్డి, రేవూరు వరబాబు, అబ్దుల్ ఘని, కలపాటి మధు రెడ్డి, వంకివోలు కోటేశ్వర రెడ్డి, కొండూరు రమేష్ రెడ్డి, గోపాల్ రెడ్డి, పెంచలయ్య, పిట్టబోయిన వెంకటసుబ్బయ్య, గౌస్‌ఫీర్, భూపతి జయరామయ్య, యం.గోపాల్ రెడ్డి, యం.సంజీవ రెడ్డి, బత్తిన సంజీవ రెడ్డి తదితరులున్నారు.

## ఇతర కులస్తులకు ఎరుకుల కుల సర్టిఫికేట్లు ఇస్తే సహించేది లేదు



**కావలి రూరల్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త** ఇటీవల కాలంలో ఇతర కులస్తులకు ఎరుకుల(ఎస్టీ) కుల సర్టిఫికెట్లు మంజూరు చేస్తున్నారని ఆ విధంగా ఇస్తే సహించేది లేదని ఆంధ్రప్రదేశ్ ఎరుకుల(గిరిజన) సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొగిలి కల్లయ్య హెచ్చరించారు. ఈ విషయమై సోమవారం కావలి ఆర్డీవో శీనానాయక్‌కు మొగలి కల్లయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం కల్లయ్య మాట్లాడుతూ ఎరుకుల కులస్తులు పొందుతున్న రాయితీలు ఇతర కులస్తులు దొంగ సర్టిఫికేట్లతో ఎరుకుల కులస్తులకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. విద్య, వైద్యం, స్కాలర్‌షిప్‌లు, రాజకీయాలలో ఎరుకుల కులస్తులకు అన్యాయం జరుగుతుందన్నారు. కావలి డివిజన్‌లో రెవెన్యూ అధికారుల వద్దకు కులధృవీకరణ పత్రాలకు వస్తున్నారని ఎరుకుల కులస్తులా కాదా విచారణ జరిపి కుల సర్టిఫికేట్ ఇవ్వాలన్నారు. లేదా ఆంధ్రప్రదేశ్ ఎరుకుల(గిరిజన) సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయిన నాకు అవకాశం కల్పించినట్లయితే ఎరుకుల సర్టిఫికేట్లకు వచ్చే వారు ఒరిజనల్ అయితే రెవెన్యూ అధికారులకు తెలియజేస్తానన్నారు. ఈ విధంగా అయితే నకిలీ సర్టిఫికేట్లను నిర్ధారణ చేయవచ్చునని తెలిపారు. పేద ఎరుకుల కులస్తులకు అన్యాయం జరగకుండా ఈ డివిజన్‌లో ఎరుకులను గుర్తించి నిజమైన ఎరుకుల కులస్తులు అని రెవెన్యూ అధికారులకు తెలియజేయడానికి గుర్తింపు సర్టిఫికేట్‌లను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎరుకుల సంఘం నాయకులు బోగిరి యోహాను, మొగిలి రత్తయ్య, బి.ఉదయ్, ఎరుకుల కులస్తులు పాల్గొన్నారు.

## పేదల పాలిట పెన్నిధి, రైతు బాంధవుడు దివంగత మాజీ సియం రాజశేఖర్‌రెడ్డి



**కావలి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త** పేదల పాలిట పెన్నిధి, రైతు బాంధవుడు దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి అని వైసిపి నేతలు కొనియాడారు. రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతిని పురస్కరించుకుని వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు కావలి పట్టణ ట్రంకరోడ్డులో తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా వున్న వైఎస్ఆర్ విగ్రహానికి సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఆలూరు కొండమ్మ, జెడ్పీటీసీ జంపాని రాఘవులు, వైసిపి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, కనమర్లపూడి వెంకట నారాయణ, కుందుర్తి సోదరులు, చెన్ను ప్రసాద్‌రెడ్డి, ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్‌యాదవ్, కొమరి రాజు, కందుల శ్రీనివాసులు, మండలి కృష్ణారావు, పరుసు మాల్యాద్రి, ఆత్మకూరి రాజేష్, కలవకూరి శ్రీనివాసులు, నాగేశ్వరమ్మ, వలి, పద్మనాభరెడ్డి, మందా శ్రీను, రజనీకాంత్, అక్కిలిగుంట మాల్యాద్రి, మేస్త్రి సుబ్బారెడ్డి, యాలపల్లి దాసు, లక్ష్మణ్, పూనూరు అమర్‌రెడ్డి, తదితరులు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన ప్రవేశపెట్టిన పథకాలు అన్ని వర్గాల వారిని ఆదుకున్నాయన్నారు. ఆయన పాలన స్వర్ణయుగమన్నారు.

## ఆత్మకూరులో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



**ఆత్మకూరు, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** ఆత్మకూరులోని ఎంజిఆర్ మున్సిపల్ బస్టాండ్ ప్రాంగణంలో సోమవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలను వైఎస్ఆర్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా బస్టాండు ప్రాంగణంలో ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి గా దివంగత వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ పథకాలు భారతదేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఆయన చేపట్టిన ఆరోగ్య, ఫీజ్ రీయంబర్స్ మెంట్, 108, 104 వాహనాలు , ఆదర్శ ఇందిరమ్మ గ్రామాలు తదితర పథకాలు పేద బడుగు, బలహీన వర్గాల, పేద విద్యార్థులకు ఎంతో మేలు చేకూర్చాయన్నారు. రాజశేఖర్‌రెడ్డి మృతిచెంది 15సంవత్సరాలైనా రెండు రాష్ట్రాల తెలుగుప్రజల హృదయాల్లో ఆయన చిరస్థాయిగా నిలిచాపోయారన్నారు. ఈసందర్బంగా రాజశేఖర్‌రెడ్డి విగ్రహం ముందు నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ వైసిపి నాయకులు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి , సిండికేట్‌ఫార్మర్స్ సొసైటీ మాజీ చైర్మెన్ నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ పొడమేకల పెంచలయ్య యాదవ్, వైసిపి యువనాయకుడు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, ఎం.వెంగళ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోగోలులో వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి



**బిట్రగుంట, సెప్టంబర్2, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బోగోలులో సోమవారం మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతిని నిర్వహించారు. వైఎస్ఆర్‌సిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఆద్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. బోగోలులోని ప్రధాన కూడల్లోవున్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పార్టీ కార్యాలయంనుంచి ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు బారీగ ర్యాలి నిర్వహించి వైఎస్ ఆశయాలను కొనసాగిస్తా మంటు నినాదాలు చేస్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమంలో ఎంపిపి మేకల సుజాత, జట్పిటిసి మద్దిబోయిన కీర్తన, ఎంపిటిసిలు సుందర్‌రాజ్‌తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు మాజీ సర్పంచ్ పర్రి అంకులయ్య, నేతలు కర్తం సురేందర్‌రెడ్డి, కార్యకర్తలు, నాయకులు హాజరైనారు.

## సంక్షేమ రథసారథి వైఎస్ఆర్



**వరికుంటపాడు, సెప్టంబర్2, ప్రభాత వార్త:** సంక్షేమ పదకాలు ప్రజలకు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డని వైకాపా మండలపార్టీ కన్వీనర్ మండలపు తిరుపతినాయుడు, జిల్లా ఇసి మెంబర్ మాగంటి శ్రీనివాసులు అన్నారు. సోమవారం వైఎస్ఆర్ వర్ధంతి సందర్బంగస్తానిక పార్టీ కార్యాలయంవద్ద వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వైఎస్ఆర్ అమరహే అంటు నినదించారు ఈసందర్బంగ వారు మాట్లాడుతు ముఖ్యమంత్రిగ ఆంద్రరాష్ట్ర ప్రజానీకానకి గుండెల్లో నిలచిపోయేల పరిపాలన చేసిన ఏకైకవ్యక్తి వైఎస్ రాజశేఖర్‌రెడ్డని అన్నారు. ఈకార్యక్రమంలో వైకాప నేతలు దాసరి ఎర్ర ఓబయ్య, రాయవరపు మధుసూదన్‌రావు, చెన్నకేశవులు, చెన్నారాయుడుజైపాల్, నేలటూరి నాగరాజు, ఆవులయ్య, రమేష్, బంగారుబాబు, రమేష్, రసూల్, ఎర్రగూటి మాలకొండయ్య ,ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఎల్‌ఐసినారా యణ, చిందే నవీన్, భాస్కర్, బండారు వెంకటరత్నం, మోహన్, గడ్డి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి



జలదంకి, సెప్టంబర్ 2, ప్రభాతవార్త:నమర్ద పాలనతో అన్నివర్గాల ప్రజల మన్ననలను పొంది వేనోళ్ళ కొనియాడబడిన దివంగతనేత రాష్ట్ర మాజీముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డని వైసిపి నేతలు శ్లాఘించారు. ఆమహానేత 15వ వర్ధంతిని మండల కేంద్రమైన జలదంకిలో సోమవారంఘనంగ నిర్వహించారు. వైఎస్ వీరాభిమాని స్థానిక వైసిపినేత వాకా మహదేవరెడ్డి ఆద్వర్యంలో జరిగిన వేడుకలో ముందుగ బస్టాండ్ ఆవరణలోఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జోహార్ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వంటి నినాదాలతో హోరెత్తించారు. ఈసందర్బంగ నేతలు మాట్లాడుతు ప్రజాపాలన ఎలావుండాలో చేసి చూపించిన మహనీయుడు రాజశేఖరరెడ్డని అన్నారు. రైతన్నలకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ వంటి ఎన్నో ప్రజోపకార పదకాలు ప్రవేశపెట్టి సక్రమ అమలుతో అందరి గుండెల్లో నిలిచారని ఆయన లేని లోటు తీర్చలేనిదని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి, ఇస్కా మదన్ మోహన్‌రెడ్డి, సురే వెంకటశేషారెడ్డి, కోర్సిపాటి రామిరెడ్డి, వాకా శ్రీనివాసులరెడ్డి, కాటా బ్రహ్మరెడ్డి, నేలపాటి మహేంద్ర, ఒంగోలు రాఘవేంద్ర, గుమ్మిడి రమేష్, రామాల రమేష్‌రెడ్డి, దేవరపల్లి మధుసూదన్‌రెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్లూరులో వైఎస్ఆర్ వర్ధంతి



**అల్లూరు, సెప్టెంబరు 2 ప్రభాతవార్త** అల్లూరు పాతబస్టాండ్ సెంటర్‌లోని వైఎస్ఆర్ కాంస్య విగ్రహానికి సోమవారం వైసిపి నాయకులు, మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, వైసిపి శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరివెంట పెద్ద సంఖ్యలో వైసిపి శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విష్ణువర్దన్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమం త్రిగా వైఎస్ రాజశేఖం రెడ్డి చేసిన సేవలను కొని యాడారు. ఆయన బాటలో అందరు పయనించాలని కోరారు. ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు. వైసిపి నాయకులు గోసల గోపాలరెడ్డి, పద్మనాభరెడ్డి, బాలకృష్ణంరాజు, ఎంపిటిసి వేణమ్మ, బీద రమేష్ యాదవ్, ఉస్మాన్ షరీఫ్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గణేష్ విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి : సిఐ



**బుచ్చి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం మండలంలో గణేష్ ఉత్సవాలను ప్రజలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని బుచ్చిరెడ్డిపాళెం సిఐ శ్రీనివాసులురెడ్డి సూచించారు. సోమవారం జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసుకునేవాళ్ళు ఆన్‌లైన్‌లో సింగిల్ విండో పద్దతి చేసుకోవాలని, అగ్నిమాపక, పురపాలక శాఖ, విద్యుత్‌శాఖ, పోలీసు శాకల నుండి డౌన్‌లోడు చేసుకున్న నో అబ్జక్షన్ సర్టిఫికేటు పాటించాల్సిన నిబంధనలతో కూడిన క్యూ ఆర్ కోడ్‌ను లేమినేషన్‌చేసి ఉత్సవ మండపంలో తనీఖీలు చేపట్టేందుకు అధికారులు వచ్చినప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. రాత్రి వేళలో ఒకరు లేదా ఇద్దరు సభ్యులు మండపంలో నిద్రపోవాలన్నారు. విద్యుత్ సరఫరాకు ఖచ్చితంగా విద్యుత్ శాఖ అధికారుల నుండి అనుమతి పొందాలన్నారు. మత విద్యేషాలను రెచ్చగొట్టేవిధంగా వ్యవహారిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి అనుమతులు లేకుండా డీజే పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా వ్యవహారించాలని సూచించారు.

## ఇతర కులస్తులకు ఎరుకుల కుల సర్టిఫికేట్లు ఇస్తే సహించేది లేదు



**కావలి రూరల్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త** ఇటీవల కాలంలో ఇతర కులస్తులకు ఎరుకుల(ఎస్టీ) కుల సర్టిఫికేట్లు మంజూరు చేస్తున్నారని ఆ విధంగా ఇస్తే సహించేది లేదని ఆంధ్రప్రదేశ్ ఎరుకుల(గిరిజన) సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొగిలి కల్లయ్య హెచ్చరించారు. ఈ విషయమై సోమవారం కావలి ఆర్డీవో శీనానాయక్‌కు మొగిలి కల్లయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం కల్లయ్య మాట్లాడుతూ ఎరుకుల కులస్తులు పొందుతున్న రాయితీలు ఇతర కులస్తులు దొంగ సర్టిఫికేట్లతో ఎరుకుల కులస్తులకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. విద్య, వైద్యం ,స్కాలర్‌షిప్‌లు, రాజకీయాలలో ఎరుకుల కులస్తులకు అన్యాయం జరుగుతుందన్నారు. కావలి డివిజన్‌లో రెవెన్యూ అధికారుల వద్దకు కులధృవీకరణ పత్రాలకు వస్తున్నారని ఎరుకుల కులస్తులా కాదా విచారణ జరిపి కుల సర్టిఫికేట్ ఇవ్వాలన్నారు. లేదా ఆంధ్రప్రదేశ్ ఎరుకుల(గిరిజన) సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయిన నాకు అవకాశం కల్పించినట్లయితే ఎరుకుల సర్టిఫికేట్లకు వచ్చే వారు ఒరిజనల్ అయితే రెవెన్యూ అధికారులకు తెలియజేస్తానన్నారు. ఈ విధంగా అయితే నకిలీ సర్టిఫికేట్లను నిర్ధారణ చేయవచ్చునని తెలి పారు. పేద ఎరుకుల కులస్తులకు అన్యాయం జరగకుండా ఈ డివిజన్‌లో ఎరుకులను గుర్తించి నిజమైన ఎరుకుల కులస్తులు అని రెవెన్యూ అధికారులకు తెలియజేయడానికి గుర్తింపు సర్టిఫికేట్‌లను మంజూరు చేయాలని కోరారు. ఎరుకుల సంఘం నాయకులు బోగిరి యోహాను, మొగిలి రత్తయ్య, బి.ఉదయ్, ఎరుకుల కులస్తులు పాల్గొన్నారు.

## దళిత గిరిజన భూములను రక్షించండి



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త** దళిత గిరిజన భూ ములను రక్షించాలని దళిత సం ఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్. మల్లి పేర్కొన్నారు. సోమవారం గ్రీవె న్ సెల్ సందర్భంగా కలెక్టర్ కార్యాల యం ముందు దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్. మల్లి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కలెక్టర్ ఓ ఆనంద్‌కు వినతి పత్రం అందజేసారు. కలెక్టర్ ఓ ఆనంద్ తప్పకుండా న్యాయం చేస్తామని తెలియ చేసినట్లు చెప్పారు. సిఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళ్ళుతామని తెలియజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్. మల్లి మాట్లాడుతూ జిల్లాలో దళిత గిరిజనులకు సంబంధించిన భూములు అడంగల్‌లో ఎక్కించడం గాని, 1బిగా నమోదు చేయడం గాని లేదని 75 శాతం కూడా పాసుబుక్‌లు ఇవ్వడం లేదని, వారసత్వభూములు వారి పేర్లపై నమోదు చేయడం లేదని కేవలం ఒక సామాజిక వర్గం వారివే 95 శాతం ఒక సామాజిక వర్గానికి మాత్రమే ఇచ్చారని తెలిపారు. టిడిపి ప్రభుత్వం వచ్చినా ఆ మనస్థత్వంతోనే అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. కావలి పట్టణంలోని అన్ని చెరువులు కూడా కబ్జా చేయడం వలన మంచినీటి ఎద్దడి ఏర్పడిందని తెలిపారు. చెరువు భూములు కూడా ఆక్రమిస్తున్నారని తెలిపారు. ఆక్రమణ దారులు అందరు కోటీశ్వరులేనని తెలిపారు. భూములను నాశనం చేయడమే కాకుండా చెరువులను, గుంటలను నాశనం చేసారని తెలిపారు. అధికార పార్టీ రియల్ ఎస్టేట్ వారందరికి దాసోహమైందని తెలిపారు. కొత్త ప్రభుత్వం అయినా బడుగు వర్గాల భూముల విషయంలో 1బి, పాసుబుక్‌లు నమోదు చేసి ఇవ్వకుండా ఉంటే గత ప్రభుత్వం లాగా వ్యవహరిస్తే సహించేది లేదని తెలిపారు. సామాజిక ఉద్యమ నేత జాలది శ్రీనివాసులు, ఇనమాల పోలయ్య, కొండయ్య, సుజాతమ్మ, వందలమంది పాల్గొని నిరసన తెలియజేశారు.

## దాన్యం ధరలు పడిపోకుండా కాపాడండి



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త** బిజెపి నమామిగంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ నెల్లూ ర్లు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ దృష్టికి తీసుకు వెళ్లారు. జిల్లాలో లక్ష ఎకరాల్లో వరి సాగు జరిగింది. జి ల్లాలో రైతులు పండించిన ఆర్ఎ న్ఆర్, కేఎన్ఎం రకాలు పండించారు. పది రోజులు క్రితం వరకు పుట్టి 22వేల రూపాయలకు రైతులు నేరుగా విక్రయాలు చేసుకు న్నారు. ప్రస్తుతం పుట్టి 18 వేల రూపాయి లకు విక్ర యాలు జరుగుతున్నాయి. తెలంగాణ చెన్నై నుండి వచ్చిన వ్యాపారులు నేరుగా కొనుగోలు చేస్తుంటే రైతు లు లాభపడ్డారు. నెల్లూరు జిల్లాలోని మిల్లర్లు దళారులు కలిసి బయట వారిని రానీయకుండా ధరలు పడి పోయేలా చేశారు. నేడు కనీసం మద్దతు ధర కంటే తక్కువగా విక్రయాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం చొరవ తీసుకొని రైతులు లాభపడేలా ధాన్యం ధరలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి రమేష్ విజ్ఞప్తి చేశారు.

## వాహనదారులు హెల్మెట్‌ను తప్పక ధరించాలి



**మర్రిపాడు, సెప్టెంబర్2ప్రభాతవార్త:** ప్రధాన రహదా రులపై ప్రయాణించే ద్విచక్రవాహనదారుడు తప్పక హెల్మెట్ ధరించాలని మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాసరావ్ కోరారు. మర్రిపాడు మండలం డిసిపల్లి టోల్ ప్లాజా వద్ద హెల్మెట్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా వాహనదారులను పిలి పించి మాట్లాడారు. ప్రధాన రహదారుల్లో మోటార్ సైకిళ్ళపై ప్రయాణించే వాహనదారుడు ఖచ్చితంగా హె ల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను , లైసెన్సులను కలిగి ఉండాలన్నారు. బైక్‌ల పై పరిమిత వేగంతో ప్రయాణించి తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరు కోవాలన్నారు. అతివేగం అనర్ధ దాయకమన్నారు .వాహనదారుడు తమ కుటుంబ శ్రేయస్సును, తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మద్యానికి దూరంగా ఉండి తమ ప్రయాణాలను కొనసాగించాలని ఎస్ఐ శ్రీనివాసరావ్ కోరారు. ఈ తనిఖీల్లో ఎస్ఐవెంట ఎఎస్ఐ భాస్కర్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## డాక్టర్ పి.సుబ్రమణ్యం 15వ వర్ధంతి కార్యక్రమం



కావలి రూరల్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దివంగత డాక్టర్ పి.సుబ్రమణ్యం 15వ వర్ధంతి కార్యక్రమం కావలి పట్టణంలోని ఉదయగిరి రోడ్డులో వున్న ఆయన విగ్రహం వద్ద సోమవారం జరి గింది. సుబ్రమణ్యం విగ్రహానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ కావలి డివిజన్ కన్వీనర్ టి.పోతురాజు మాట్లాడుతూ విద్య, వైద్యం రెండింటిని పేద ప్రజల ముంగింటికి తీసుకురావడానికి కృషి మహ మనిషి డాక్టర్ పి.సుబ్రమణ్యం అని తెలిపారు. ఆయన మధ్య లేకపోయినప్పటికీ ఆయన పేద వారి కోసం, బడుగు, బలహీన వర్గాల ఉన్నతి కోసం పాటుపడిన గొప్ప గుణాలను ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాలు, ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ పి.వెంకట్రావు, మల్లికార్జున, కాంతారావు, పాపయ్య, తదితర మిత్రులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## మర్రిపాడులో జెట్టి శేషారెడ్డి ట్యూషన్ సెంటర్ ప్రారంభం




**మర్రిపాడు, సెప్టెంబర్2ప్రభాతవార్త:** మర్రిపాడు మండల కేంద్రంలోని యుటిఎఫ్ భవనంలో జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం జెట్టి శేషారెడ్డి టూ య్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల కార్యదర్శి సుధాకర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు మూలి వెంగయ్య, సిఐటియు మండల అధ్యక్షుడు బత్తల రత్తయ్య , ట్యూషన్ అధ్యాపకులు చిట్టిబాబు లు హాజరై రిబ్బన్ కట్‌చేసి సెంటర్‌ను ప్రారంభించారు. పేద ప్రజల పిల్లలకు విద్యాభివృద్ధికి ట్యూషన్ సెంటర్‌ను ప్రారంభించామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. ఈసందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ శేషారెడ్డి ట్యూషన్ సెంటర్ లో విద్యార్థులు విద్యాభ్యాసంలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఇలాంటి ట్యూషన్ సెంటర్ ఉపయోగపడుతుందన్నారు. ట్యూషన్ అధ్యాపకులు చిట్టిబాబు విద్యార్థులకు బోధించి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సయ్యద్ రహమతుల్లా, సీనియర్ నాయకులు మహ్మద్ గౌస్, ఐద్వా మండల అధ్యక్షురాలు మూలి ప్రమీల, ఉపాధ్యాయులు, విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గంధమహోత్సవానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు



**అనుమసముద్రంపేట, సెప్టెంబర్2ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలో వెలసియున్న శ్రీహజరత్ ఖాజా రహమతుల్లా నాయబే రసూల్ వారి దర్గా 251వ గంధమహో త్సవానికి సంబంధించి అన్ని కార్యక్రమాలకు కట్టుదిట్టమైన పోలీస్ భద్రతా ఏర్పాట్లు చేయనున్నట్లు ఆత్మకూరు డియస్పీ కె.వేణుగోపాల్ తెలిపారు. సోమవారం ఆయన దర్గాలో ప్రత్యే క దర్శనం చేసుకున్నారు. డియస్పీకి దర్గా ఇఒ షేక్ మహమ్మద్‌హుసేన్ ప్రత్యేక దర్శనం చేయించి గంధ మహోత్సవానికి కావాల్సి న బందోబస్తు అక్కడి పరిస్థితులను తెలిపారు. గంధమహోత్సవంలో భాగమైన సందల్‌మాలి దొరసానమ్మ గంథం, ఝేలాల ఉత్సవం , పెద్ద గంధానికి , బక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నామని డియస్పీ అనా న్నరు. అలాగే గతంలో జరిగిన గంధమహోత్సవంలో బందోబస్తు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాత రికార్డులను పరిశీలించి ఆమేరకు అవసరాన్ని బట్టి పోలీస్ సిబ్బందిని బందోబస్తు నియమిస్తామని డియస్పీ తెలిపారు. అనంతరం ఆయన గ్రామంలో పార్కింగ్ , ట్రాఫి క్ ప్రాంతాలను పరిశీలించారు. ఆయన వెంట సంగం సిఐ జి.వేమారెడ్డి , పేట ఎస్ఐ కె.సైదులు , ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీడీఓ పెన్షన్ నిర్వాహకంపై టీడీపీ నేతల ధ్వజం



**మనుబోలు, సెప్టెంబర్ 2, ప్రభాత వార్త** మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం సాయంత్రం ఉన్న పలంగా లక్ష్మీనరసాపురం సర్పంచ్ కే.సునీల్ ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు నిరసన, ఆందోళనకు దిగారు. దీంతో ఇక్కడ ఒక్కసారిగా వాతావరణం హీటెక్కింది. కేవలం ఎంపీడీఓ గండవరపు వెంకటేశ్వర్లు నిర్వా హకం వల్ల పెన్షన్ పంపిణీలో అవకతవకలు జరిగాయని సర్పంచ్ సునీల్ నేతృత్వంలో ఆ గ్రామ టీడీపీ నాయకులు నిరసనకు దిగారు. నేరుగా సర్పంచ్ సునీల్ తన అనుచరులతో ఆవేశంగా కార్యాలయానికి చేరుకుని ఎంపీడీఓ వెంకటేశ్వర్లు ఎక్కడంటూ ఆయన కోసం వెతికారు. ఆ సమయంలో సూపరింటెండెంట్ రవి సర్పంచ్‌కి సర్దిచెప్పారు. దీంతో కోపం చల్లారని సర్పంచ్ ఆయన అనుచరులు హుటాహుటీన మీడియా ప్రతినిధులను పిలిపించి తన ఆక్రోశం వెలగక్కారు. వైకాపా ప్రభుత్వం హయాంలో మానికొండ సంజీవనాయుడుకు పొలం 7ఎకరాల 35 సెంట్లు ఉంటే రెండు సంవత్సరాల పాటు పింఛన్ ఇచ్చారని, అదే సంవత్సరం ఆ గ్రామంలో ఎస్సీ,ఎస్టీ,బీసీలు పది పెన్షన్లు తమ పార్టీకి చెందిన వారివి తొలగించారని, అప్పట్లో తాము హైకోర్టుకు వెళ్లి తమ అనుచరులకు పింఛన్ ఇప్పించుకున్నామని గుర్తు చేశారు. ఇప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఎంపీడీఓకు ఆగష్టు నెలలో మానికొండ సంజీవనాయుడుకు పింఛన్ ఇవ్వడంపైన అర్జీ ఇచ్చామని తెలిపారు. వెంటనే ఎంపీడీఓ వారికి అండగా నిలుస్తూ వారికిచ్చిన సలహా మేరకు సంజీవనాయుడుకు ఉన్న 7ఎకరాల 35 సెంట్లను తన కుమారుడికి 4 ఎకరాల 35 సెంట్లు రిజిస్ట్రేషన్ చేసి తమ ప్రభుత్వం మళ్లీ పెన్షన్ పొందేందుకు ఎంపీడీఓ సహకరిస్తున్నారని సునీల్ ఆరోపించారు. వైకాపా ప్రభుత్వానికి అండగా ఉంటున్న ఎంపీడీఓపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సునీల్ డిమాండ్ చేశారు. అనంతరం కార్యాలయానికి వచ్చిన ఎంపీడీఓపై సర్పంచ్ సునీల్, ఆయన అనుచరులు మండిపడ్డారు. దీంతో కార్యాలయం ఎంపీడీఓ, నాయకుల అరుపులతో దద్దరిల్లింది. ఒకానొక దశలో ఎంపీడీఓపై పోలీసులు కేసు నమోదు చేయాలని ప్రయత్నించారు. ఈ తరహా గొడవ ఎంపీడీఓ కార్యాలయంలో జరగడం ఇదే మొదటి సారి. ఒక్క సారి నాయకులు వచ్చి నిలదీయడంతో ఎంపీడీఓ ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ఎంపీడీఓ నిర్వాహకంపై కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఆ గ్రామ టీడీపీ తాళ్లూరు వెంకట కృష్ణమనాయుడు, చదలవాడ కృష్ణమనాయుడు, కరియావుల పవన్, మానికొండ విజయభాస్కర్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితికి సింగిల్‌విండో విధానం

**మనుబోలు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త** వచ్చే వినాయక చవితి పండుగను ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ సింగిల్ విండో విధానం తీసుకువచ్చారని ఎస్సై రాకేష్ తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో సోమవారం ఉదయం ఈనెల 7వ తేదీ జరిగే వినాయక చవితి పండుగ నిర్వహణపై ఎస్పీ ఆదేశాలను మీడియాతో మాట్లాడారు. వినాయక కమిటీ సభ్యులు పోలీసులకు, ప్రజలకు సహకరించాలని ఎస్సై రాకేష్ విజ్ఞప్తి చేశారు. వినాయక చవితి ఉత్సవాల్లో డీజే, బాణసంచాలపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు మైకెసెట్‌లు బంద్ చేయాలని, రాత్రులు డిజేలు, రికార్డు డాన్స్‌లు నిషేధమని తెలిపారు.

## ఉపాధి కోల్పోయిన కార్మికులకు పని కల్పించాలి



**సైదాపురం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త** చట్టబద్దంగా ఉన్న మైకా మైన్స్, యార్డులకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చి ఉపాధి కోల్పోయిన కార్మికులకు, రోజువారి కూలీలకు పని కల్పించాలని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కన్వీనర్ డీపీ పోలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సైదాపురం మండలంలో అక్రమంగా మైనింగ్ నిర్వహించిన మాఫియాపై ప్రభుత్వం చర్యలు తీసుకొని మైకామైన్స్‌కు పర్మిషన్ ఇచ్చి కార్మికులకు ఉపాధి కల్పించాలని తహశీల్దార్ కార్యాలయం ఎదుట అఖిల భారత రైతు కూలి సంఘం, ఐఎఫ్‌టీయు ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్ టి.ప్రవీణ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. గత ప్రభుత్వంలో మండలంలో ఎక్కడపడితే అక్కడ మైనింగ్ అధికారుల కనుసన్నల్లో ప్రభుత్వ కార్యాలయాలు, స్మశానాలు, ప్రభుత్వ భూములు, ఫారెస్టులను వదలకుండా అక్రమ మైనింగ్ నిర్వహించిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రమేష్, అఖిల భారత రైతు కూలి సంఘం ప్రధాన కార్యదర్శి అంకయ్య, చెంగళరావు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కార్యక్రమానికి హాజరైన మెట్టుకూరి దంపతులు



**కలిగిరి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త;** మండల కేంద్రమైన కలిగిరిలో జనసేన పార్టీనాయకులుఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాలలో మెట్టుకూరి దంపతులు హాజరై నారు .రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని కలిగిరిలోని ఆర్అండ్‌బి సెంట రులో జనసేన సోమవారం పెద్దఎ త్తున కార్యక్రమాలునిర్వహించింది. ఈ కార్యక్రమానికి యంఎల్ఏ కాకర్ల సురేష్ హాజరైనారు. అదేవిదంగా కలిగిరి మండలాధ్యక్షురాలు మెట్టుకూరి శిరీషారెడ్డి,రాష్ట్రపోలీస్ హౌసింగ్‌కార్పోరేష్ మాజీ ఛైర్మన్ మెట్టుకూరి చిరంజీవిరెడ్డి హాజరై రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.ఈసందర్బంగా చిరంజీవిరెడ్డి మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రిపవన్‌కల్యాణ్ ఎంతో ధైర్య సాహసాలు కలవాడని కొని యాడారు.ఒక సినీ కుటుంభంనుండి వచ్చి ,జనసేన పార్టీని స్తాపించి అనతి కాలంలోనే కోట్లాదిమంది ప్రజల హృదయాల్లో సుస్తిర స్తానం సంపాదించుకున్న నాయకుల్లో ఒకరైన పవన్ కల్యాణ్ మరిన్న పుట్టినరోజులు ఆనందాల మధ్య జరుపుకోవాలన్నారు.నిండునూరేళ్ల ఆయురారోగ్యాలతో ప్రజలకు ఉపయోగపడేనాయకుడిగా చిరస్తాయిగా నిలిచి పోవాలని కొని యాడారు.ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులుబండారు లక్ష్మీన్నారాయ ణ,పొన్నం నాగేశ్వరరావు, చితంరెడ్డి సుబ్బారెడ్డి, కొండారెడ్డి,వై.సతీష్ పాల్గొన్నారు.

## కలువాయిలో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



**కలువాయి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను కలువాయిలో సోమవారం వైసిపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చా రు. కలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా బస్టాండ్ కూడలిలో ఉండే వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివా ళులర్పించారు కలువాయి గ్రామ సర్పంచ్ పెం చలమ్మ,ఎంపిటిసి వంటేరు విజయమ్మ, విశ్రాంతి ఉపాధ్యాయులు వెంకటరెడ్డి ,మాజీ కో ఆప్షన్ సభ్యులు జిలానిబాషా ,అరిబోయిన ముత్యాలయ్య, అంక య్య ,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## డియస్పీని కలిసిన టిడిపి మహిళా నాయకులు



**ఆత్మకూరు, సెప్టెంబర్2ప్రభాతవార్త:** సబ్‌డివిజన్ పోలీస్ అధికారిగా నూతనంగా బాధ్యతలుచేపట్టిన కె.వేణుగోపాల్‌ను సోమవారం టిడిపి మహిళానేతలు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర టిడిపి మహిళా కార్యదర్శి పులిమి శైలజారెడ్డి ఆధ్వర్యంలో మహిళా నేతలు డియస్పీని కలిశారు. 9వవార్డు కౌన్సిలర్‌కొప్పోలు రమాదేవి, నాయకులు వేళ్ళ సుమతి, సునీత తదితరులు డియస్పీని శాలువాలు, పూలమాలలతో సన్మానించారు.

## ఆసుపత్రికి వెళ్లి ఫించన్ పంపిణీ



**కోవూరు, సెప్టంబరు2ప్రభాతవార్త** కోవూరు మండలం పడుగుపాడు పంచాయితీ లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన కె.రమణయ్య గుండెపోటుతో నెల్లూరులోని ఒక ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు పడుగుపాడు వేల్ఫేర్ అసిస్టెంట్ హరీష్ సోమవారం ఆసుపత్రికి వెళ్లి రమణయ్యకు ఫించన్ అందజేశారు. విషయం తెలుసుకున్న యంపీడీఓ శ్రీహరి హరీష్‌ను అభినందించారు.

## రక్తదానం ప్రాణదాణంతో సమానం



**రాపూరు, సెప్టంబరు2ప్రభాతవార్త** రక్తదానం ప్రాణదానంతో సమానిమని రక్తదానం చేసి రక్తం అవసరం వున్న ప్రాణాలను కాపాడాలని రాపూరు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నర్మదా దేవి కోరారు. సోమవారం రాపూరు ఆసుపత్రిలో గూడూరు ఏరియా ఆసుపత్రి వారిచే రక్తదాన శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నర్మదా దేవి మాట్లాడుతూ ప్రతి నిత్యం అనేక మంది రోగులు రక్తం అందక మరిణిస్తుంటారన్నారు. అటువంటి వారిని రక్తదానంతో సేకరించిన రక్తంతో కాపాడవచ్చని తెలిపారు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్య దెబ్బతింటుదని ఆపోహ వుందన్నారు. అది నిజం కాదని చెప్పారు. రక్తదానం చేసేందుకు యువత పెద్ద ఎత్తున ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ప్రభుత్వ సామాజిక ఆరోగ్యకేంద్రం వైద్యులు డాక్టర్ రేష్మా, డాక్టర్ నజ్మా, గూడూరు ఏరియా వైద్యశాల బ్లడ్‌బ్యాంకు టెక్నిషియన్‌లు బి.బార్గవ్, వై.మనోజ్.సిబ్బంది.బి.ప్రసాద్ తదితరులున్నారు.

## భనవ నిర్మాణ కార్మికులను ఆదుకోండి



**ఇందుకూరుపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలోని ఇసుక కొరత వలన ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులు, ఎలక్ట్రీషియన్స్, ప్లంబింగ్ కార్మికులు చాలా ఇబ్బం దులకు గురి అవుతున్నారని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులురెడ్డి సోమవారం తెలిపారు. ప్రభుత్వం తక్షణమే ఇసుక పాలసీని అమలు చేసి వివిధ రంగాల కార్మికులను ఆదుకోవాలని ఎన్‌డీఏ కూటమి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చొరువతీసుకొని ఇసుక పాలసీని త్వరగా వచ్చే విధంగా ప్రభుత్వ పెద్దలతో చర్చ జరపాలని ఇందుకూరుపేట భారతీయ జనతా పార్టీ పక్షాన కోరుచున్నామని తెలిపారు. ఇసుక కొరతపై స్థానిక తహశీల్దార్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి అవినాష్‌రెడ్డి, సీహెచ్ గాంధీ, గుమ్మడి పరందామయ్య, ఎం.వెంకటరామయ్య, అతిపాటి శరత్, వాకాటి ప్రసాద్, ఎస్‌కే ఖాదర్ భాషా, దొంతాల మహేష్, నెల్లూరు వెంకట శేషయ్య, తువ్వర రాంబాబు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టిమేట్లు సకాలంలో తయారు చేయాలి



సైదాపురం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద చేపట్టవలసిన పనులకు సంబంధించిన ఎస్టిమేట్‌లను సకాలంలో తయారు చేయాలని ఎంపీడీఓ పురుషొత్తం శివకుమార్ తెలిపారు. స్థానిక ప్రజాపరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వచ్చిన తీర్మాణాలన్నింటిపైన ఎస్టిమేట్ సకాలంలో తయారు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కొంత మంది ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు సమయపాలన పాటించకుండా విధులకు హాజరుకాకపోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ చంద్రయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు అనుమతులు సులభతరం



**పొదలకూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త** గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించి ప్రజలకు అన్ని రకాల అనుమతులు మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండో విధానం అందుబాటులోకి తీసుకొచ్చి సులభతరం చేసిందని పొదలకూరు సిఐ రాంబాబు తెలిపారు. సోమవారం స్థానిక ఎస్ఐ షేక్ హనీఫ్‌తో కలిసి పోలీసు సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్ని మాపక, పంచాయితీ, విద్యుత్తు, పోలీసు శాఖ నుంచి నిరభ్యంతర పత్రం తీసుకోవాల్సి వుంటుందన్నారు. గణేష్ ఉత్సవాలను నిర్వహించదలచినవారు ఈ సింగిల్ విండో విధానంలో 7995095800 అనే వాట్సాప్ నంబర్ ద్వారా కానీ హెచ్‌టిటిపిఎస్' గణేష్‌ఉత్సవ్.నెట్ అనే వెబ్ సైట్‌లో వివరాలను పూర్తి చేసి, మీ సేవలో చలాన రుసుం చెల్లించి, అనుమతులు పొందాలని వివరించారు. అనుమతులను, క్యూఆర్ కోడ్‌ను లేమినేషను చేసి, ఉత్సవాలను నిర్వహించే పందిరిలో తనిఖీలకు వచ్చే అధికారులకు అందుబాటులో ఉంచాలన్నారు. వెబ్‌సైట్‌లోకి వెళ్లి గణేష్ మండపం ఏర్పాటు చేయదలచిన కమిటి సభ్యుల వివరాలు, మండపం ఏర్పాటు చేయు ప్రదేశం, ఏ పోలీసు స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు, విగ్రహ ప్రతిష్ట ఏ రోజు జరుగుతుంది, నిమజ్జనం ఎక్కడ ఏ సమయంలో చేస్తారు, ఏ వాహనం ద్వారా నిమజ్జనం చేస్తారు వంటి వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు సంబంధిత పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకి వెళ్తుందని, ఆయన ఆధ్వర్యంలో పురపాలక శాఖ, అగ్ని మాపక శాఖ, విద్యుత్ శాఖల యొక్క సిబ్బంది ఒక బృందంగా ఏర్పడి మండపం ఏర్పాటు చేయు ప్రదేశంను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి సానుకూలంగా ఉంటే క్యూఆర్ కోడ్‌తో కూడిన నిరభ్యంతర పత్రం జారీ చేస్తారు. అనంతరం ఎస్‌హెచ్‌ఓ వాటిని పరిశీలించి వెంటనే నిరభ్యంతర పత్రమును జారీ చేస్తారని తెలిపారు. డౌన్‌లోడ్ చేసుకున్న నో అబ్జక్షన్ సర్టిఫికేటు పాటించాల్సి న నిబంధనలతో కూడిన క్యూఆర్ కోడ్‌ను లేమినేషన్ చేసి, ఉత్సవ మండపంలో తనిఖీలు చేపట్టేందుకు వచ్చే అధికారులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలన్నారు.

## నూతన ఎస్ఐని కలిసిన తిరుపతి పార్లవమెంట్ మైనారిటీ సెల్ నాయకులు



పొదలకూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త పొదలకూరు నూతన ఎస్ఐగా నియమితులైన షేక్ హనీఫ్‌ని తిరుపతి పార్లమెంట్ మైనారిటీ సెల్ నాయకులు సోమవారం మర్యా ద పూర్వకంగా కలిసారు. అనంతరం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఎస్ఐని కలిసిన వారిలో తిరుపతి పార్లమెంట్ మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్ షేక్ జమీర్ భాషా, మండల మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ షేక్ ఖాధర్ భాషా, అళ్లతుర్తి గ్రామ నాయకులు ప్రభాకర్ రెడ్డి, అయ్యగారి పాలెం నాయకులు కట్టరవీంద్ర, వాసుదేవరాయ, ఖాధర్ బాషా,బాబులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ వర్ధంతి



కావలి రూరల్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతిని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు కావలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పొదలకూరి కళ్యాణ్ సూచనలతో సోమవారం కావలి నియోజకవర్గ పార్టీ నాయకులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద వున్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక రామమూర్తిపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కావలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మానస, బోగోలు మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, జిల్లా బిసి సెల్ కన్వీనర్ శ్రీనివాసరావు, నాయకులు రవీంద్రబాబు, గురవయ్య, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమాల రధసారథి చిరస్మరణీయుడు వైఎస్ఆర్



**బుచ్చి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** అభివృద్ధి,సంక్షేమపథకాలకు నిర్వచనం చెప్పిన ఆదర్శ మాజీ ముఖ్యమంత్రి దివంగత వై ఎస్ రాజశేఖర్‌రెడ్డి చిరస్మరణీయుడని బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక చైర్మన్ మోర్ల సుప్రజ కొనియాడారు. దివంగత నేత వైఎస్ఆర్ 15వవర్ధంతి పురస్కరించుకొని బుచ్చిరెడ్డి పాళెం బస్టాండ్‌లోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సందర్భంగా ఆమె మాట్లాడుతు భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా 108,104, ఆరోగ్యశ్రీ, ఫీజురియంబర్స్ మెంట్ అనేక అద్భుత పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలహృదయాలలో సుస్థిర స్దానాన్ని సంపా దించుకొని ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో వైసిపి టౌన్ అద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి,రూరల్ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, కోడూరు మధుసూదన్‌రెడ్డి, మోర్ల మురళీ, కౌన్సిలర్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, డాక్టర్ అల్లాబక్షు,కౌన్సిలర్ షేక్ షకిలా బేగం,బెల్లం మల్లారెడ్డి, కౌన్సిలర్ కంతా అనంతమ్మ,మోర్ల జయంతి, మండల కో ఆప్షన్ మెంబర్ దస్తగిరి ,కౌన్సిలర్ చీర్ల ప్రసాద్‌యాదవ్,,బట్టా ప్రవల్లిక, కౌన్సిలర్ శ్రీదేవి, కౌన్సిలర్ యానాదిరెడ్డి, పిడుగు మధు,బట్టా విల్సన్, సుబ్బరామిరెడ్డి,పలువురు వైసిపి నాయకులు పాల్గోన్నారు.

# కోలహలంగా జనసేనేని జన్మదినవేడుకలు





**కలువాయి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** ఆంధ్రరాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్‌జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన కలువాయిలో సోమవారం జనసేన పార్టీ నాయకుల ఆద్వర్యంలో కోలహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ దేవత శ్రీకలువాయమ్మ దేవస్దానం నందు డిప్యూటి సిఎం పేరున పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వృద్దుల ఆశ్రమం నందు దుప్పట్లు, పండ్లు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయితీ కార్యాలయం సచివాలయాల నందు మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం బస్టాండ్ కూడలి నందు జిల్లా స్దాయి నియోజకవర్గ నాయకులు మండల జనసేన పార్టీనాయకులు కూటమి నాయకులు కలిసి భారీ కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పెద్ద ఎత్తున బాణా సంచిని కాల్చి యువత ఆనందోత్స వాలు నిర్వహించారు. ఈ సందర్బంగా నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో వెంకటగిరి సీనియర్‌నాయకులు తోటా కృష్ణయ్య, వెంకటగిరి టౌన్ జనసేన అధ్యక్షులు అనీల్‌రామారావు, జిల్లా కార్యదర్శి చాముండి రాధామ్మ, జిల్లా సంయుక్త కార్యదర్శి అరవరాజేష్, కోనా రవి శంకర్,వెంకటిరి ఐటి కో ఆర్డినేటర్ వెంకట్, బాలాయపల్లి ,రాపూరు, కలువాయి, జనసేన మండల అధ్యక్షులు వెంకట రమణా, రాజేష్, పెరంకొండ మనోహార్, అదే విధంగా జనసేన మండలనాయకులు సుసర్ల శ్రీహరి, మాలే హరిప్రసాద్, శ్రీరాం నాగయ్య, పువ్వాడి నరేష్ , మండల వీర మహిళా ప్రవల్లిక, సుంకు రామకిషోర్,గ్రందిసురేష్,మాలా పవన్, నర్సింగ్ వంశీశ్రీనాద్, మండల టిడిపినాయకులు చల్లా శివారెడ్డి,రవితేజారెడ్డి,రాజేష్‌రెడ్డి, ప్రసాద్, వెంకటగిరి వీరమహిళలు రేవతి,అపర్ణ, నాగరత్నమ్మ,పవన్‌కళ్యాణ్ అభిమానులు పాల్గోన్నారు. మండలంలోని ఉయ్యాలపల్లి ఎస్సి కాలనీలో జనసేన అదినేత డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని సోమవారం అభిమానుల ఆద్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. డి.బాబు,వి.రవి, డి. జితేంద్ర,డి రమేష్ , వి ,వంశీ, డి హరిబాబు, పాల్గోన్నారు.

# మండపాలకు విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరి



**నెల్లూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త- వైద్యం** గణేష్ మండపాలకు విద్యుత్ శాఖ అనుమతులను తప్పనిసరిగా నిర్వాహకులు తీసుకోవాలని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్ తెలిపారు. సోమవారం నగరంలోని విద్యుత్ భవన్‌లో విజయన్ విలేకర్లతో మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్లో గణేష్ మండపాల నిర్వాహకులు ఆయా డివిజన్లు, సబ్ డివిజన్ కార్యాలయాల్లో ఈఈలు, డీఈఈలు, ఏఈలను కలిసి కనీస ఛార్జీలు చెల్లించి అనుమతులను తీసుకుని విద్యుత్ సంస్థకు సహకరించాలని తెలిపారు. గణేష్ మండపాలు నిర్వహించే నిర్వాహకులు ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లు వారి పరిధిలోని గణేష్ మండపాలను తనిఖీలు చేయవలెనని ఆదేశాలు జారీ చేశారు. కొన్ని చోట్ల పందిరి గుంజలను ట్రాన్స్‌ఫార్మర్లకు ఆనుకొని ఉన్నాయని 11కేవీ మరియు ఎల్‌టీలైన్ల కింద పందిళ్లను వేస్తున్నారని, ఇది చాలా ప్రమాదకరమని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్లను ఆనుకొని మరియు లెవెన్ కేవీ ఎల్‌టీ లైన్లకు దగ్గరలో పందిర్లను వేయవద్దని తెలిపారు. నిర్వాహకులు విద్యుత్ శాఖ వారికి సహకరించి అన్ని జాగ్రత్తలతో ఆహ్లాదకర వాతావరణంలో వినాయక చదివి పండుగ జరుపుకోవాలని తెలిపారు.

# సంగంలో వైఎస్ఆర్ 15 వవర్దంతి వేడుకలు



**సంగం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలో వైఎస్ఆర్ 15 వర్దంతి వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు పులగం శంకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి దేవసహాయం, ముడి మల్లికార్జునరెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి,ఖరిముల్లా,పలువురు వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు సంక్షేమపథకాలు నిర్వచనం చెప్పిన ఆదర్శ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ఆర్ అని వారు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# సంగంలో డిప్యూటి సిఎం జన్మదిన వేడుకలు



**సంగం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలో డిప్యూటి సిఎం కొణెదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకర్గం ఇన్‌చార్జి నలిశెట్టి శ్రీదర్, చదలవాడ హారీష్‌కుమార్ చేతులు మీదుగా జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకర్గం ఉపాధ్యాక్షులు ఆత్మకూరు నియోజకర్గం చిరంజీవి యువత అద్యక్షులు దాడి భాను కిరణ్ ఆద్వర్యంలో, చదలవాడ హారీష్‌కుమార్, జనసేన పార్టీనాయకులు కళ్యాణ్ చక్రవర్తి,దువ్వూరు జనసేనపార్టీనాయకులు తోకల శ్రీదర్ సహకారంతో దువ్వూరు గ్రామంలో 5 మంది నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు. వీరమహిళలతో కలిసి నెలకు సరిపడా నిత్యవసర సరకులు డిప్యూటి సిఎం కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన పురస్కరించుకొని ఇవ్వడం జరిగింది. నేతలు మాట్లాడుతు జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. సంగం మండలం జనసేన నాయకులు అత్తిపాటి కృష్ణమోహన్, ఘంటసాల తిరుమలేష్, యా మాల రాజా , గురవరాజ్, జయరాజ్, దొంతల హజరత్, శ్రీకాంత్‌యాదవ్, మావిళ్ళ హరిబాబు,రహీం, తాజుద్దీన్, జాపర్‌భాయి, చిరంజీవి,జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకర్గం సీనియర్‌నాయకులు తుమ్మల ప్రసాద్, ఆత్మకూరు నాయకులు మాదవ్, గద్దం వంశీకృష్ణా, హరిబాబు,పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గోన్నారు.

# ఘనంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**సైదాపురం(చెన్నూరు), సెప్టెంబర్2 ,ప్రభాతవార్త** గూడూరు రూరల్ పరిధిలోని చెన్నూరు బజార్ సెంటర్‌లో స్దానిక జనసేన నాయకులు ఎస్‌కే హాసీన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా గూడూరు జనసేన పార్టీ నాయకులు కొణిదెల మునిగిరీష్, ఎస్.చైతన్య కుమార్, నయీమ్, చంద్రనీల్, ఇంద్రవర్ధన్‌లు పాల్గొని కేక్‌ను కట్ చేసి పవన్‌కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కృష్ణ, శమ్ము, సుబ్రహ్మణ్యం, సాయిఫుద్దిన్, సాయి, సాహుల్, మౌలి, విశ్వాస్ తదితర జనసేన శ్రేణులు పాల్గొన్నారు.

# బుచ్చిలో డిప్యూటి సిఎం వపన్ కళ్యాణ జన్మదిన వేడుకలు



**బుచ్చి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో జనసేన మండల పార్టీ అద్యక్షులు దేపూరి మాదవ్ నేతృత్వంలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, సిఐశ్రీనివాసులురెడ్డి,కూటమి నాయకులు ఎంవి శేషయ్య,బత్తల హరికృష్ణా,దశరద్,నెల్లూరు దయాకర్‌రెడ్డి, తాళ్ళ నరసింహస్వామి,బిజెపినాయకులు కాసా శ్రీనివాసులు,గంజం పెంచలప్రసాద్ పాల్గోని కేకున్ కట్‌చేశారు.అనంతరం చెట్టనే నాటారు. అనాదాశ్రమంలో చిన్నారులకు ఫ్రూట్స్,స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం పెద్దఎత్తు న అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పేదలకు మున్సిపల్ కార్మికులు భోజనం అందజేశారు. పెద్దఎత్తున మొక్కలు నాటారు. జనసేననాయకులు కె.ప్రసాద్, సురేష్,మణి, సుధీర్,సాయి,అబి తదితరులు పాల్గోన్నారు. పెద్దఎత్తున బాణా సంచిని కాల్చారు. నగరంలో ఊరేగింపు నిర్వహించారు.

# రక్తదానం చేయండి..పునరజన్మను ప్రసాదించండి



**కోవూరు,సెప్టంబరు2, ప్రభాతవార్త** రక్తదా నం అంటే ప్రాణదానంతో సమానమని రక్తదానం చేసి మరొకరికి ప్రాణదానం అందించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. నేతాజి నగర్‌లో జరిగిన రక్తదాన శిబిరంలో ఆమె పాల్గొని శిబిరాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఏటా 4 కోట్ల యూనిట్ల రక్తం అవసరం కాగా కేవలం 40 లక్షల యూనిట్ల రక్తం మాత్రమే అందుబాటులో వుంటుందన్నారు. రక్తం సకాలంలో అందని కారణంగా ప్రతి రోజు దేశ వ్యాప్తంగా దాదాపు 10 వేల మందికి పైగా చనిపోతున్నారని నివేదికలు చెపుతున్నాయన్నారు. స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి రక్తదానంపై ప్రజలలో అవగాహన చేపట్టాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. రక్తాన్ని కృతిమంగా చేసేందుకు వీలు కాదని దీనిని దృష్టిలో పెట్టుకొని యువత రక్తదానం చేసి ప్రాణాపాయ పరిస్థితిలో వున్నవారికి పునరజన్మ ప్రసాదించాలన్నారు. జనసైనికులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇటువంటి మంచి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని ఇందుకు శ్రీనివాసుల రెడ్డికి ప్రత్యేక ప్రశంశలు తెలియచేస్తున్నామన్నారు. ఈ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ రాజకీయ ముఖ చిత్రాన్ని మార్చడంలో డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తు న్నామన్నారు. జిల్లా జనసేన నాయకులు సుజయ్ బాబు, మండల పార్టీ ఆద్యక్షుడు ఆల్తాఫ్,జిల్లా ప్రధాన కార్యదర్శి మున్వర్, యంపీపీ టి.పార్వతి, గ్రామ సర్పంచ్‌లు రాజగోపాల్ రెడ్డి, వై.విజయ, మండల పార్టీ ఆద్యక్షుడు మల్లా రెడ్డి, జమ్మేటి పెంచలయ్య, సుగుణమ్మ, శ్రీనివాసులు, గోపి, బిజేపి నాయకులు సుబ్బారావు, తదితరులున్నారు.

# ఎమ్మెల్యే పేరుతో వినాయక చవితికి చందాలు వసూలు చేస్తే క్షమించేది లేదు !



**కావలి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త** తన పేరు చెప్పి వినాయక చవితికి చందాలు వసూలు చేస్తే క్షమించేది లేదని, అలాంటి విషయాలను తన దృష్టికి తీసుకురావాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి హెచ్చరికలు చేశారు. కావలి టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు. విఘ్నాలు తీర్చే వాడు వినాయకుడని, కావలి ప్రజల ఇబ్బందులు తొలగించేది నేనేనని ఆయన తెలిపారు. వినాయక చవితిని ఘనంగా చేయాలన్నారు. ప్రతిష్టాత్మకంగా దైవచింతనతో జరుపుకోవాలన్నారు. అంతేతప్ప మీ ముందుకు చందాలకు వస్తే తనకు ఫిర్యాదు చేయాలన్నారు. కావలి ప్రశాంతంగా వుండాలన్నదే తన లక్ష్యమన్నారు. విఘ్నాలు లేకుండా వుండాలని కోరుకుంటాను తప్ప ఏ ఒక్క చందాదారుడిని తాను ప్రోత్స హించనని ఎమ్మెల్యే దగుమాటి స్పష్టం చేశారు. ప్రజల కష్టాలు తీర్చడానికి ఎల్లప్పుడు సిద్ధంగా వుంటానన్నారు. తన పేరు చెప్పి చందాలు దండేవారిని అరికట్టాలని కావలి నియోజకవర్గ ప్రజలను ఎమ్మెల్యే దగుమాటి కోరారు.

# వైసిపి రాక్షస పాలన అంతమొందించేందుకు పవన్‌కళ్యాణ్ చేసిన పోరాటం వృధా కాలేదు !



**కావలి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త** వైసిపి రాక్షస పాలన అంతమొందిం చడానికి పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ చేసిన పోరాటం వృధా కాలేదని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పవన్‌కళ్యాణ్ అభిమానులు, జనసేన పార్టీ ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో, జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ నాయకత్వంలో జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన వేర్వేరు జన్మదిన వేడుకలలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు. భారీ కేక్‌ను కట్ చేసి అభిమానులకు, నాయకులకు పంచిపెట్టారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన అభిమానులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. చంద్రబాబునాయుడు జైలులో వున్నప్పుడు ప్రజలకు అండగా వుంటానని ముందుకు వచ్చి ప్రజల్లో ధైర్యం నింపిన వ్యక్తి పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ అన్నారు. ఓర్పు, క్రమశిక్షణ, ధైర్యం, అంకితభావం పవన్‌కు వున్న లక్షణాలు అన్నారు. ఆయనకు వున్న లక్షణాలే నేడు అత్యుతన్నత స్థాయికి తీసుకెళ్లాయన్నారు. పవన్‌కళ్యాణ్ ఆశయాల సాధనలో జనసైనికులు నడవాలన్నారు. ఆయన చేస్తున్న కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కావలిలో జనసేన పార్టీ గ్రూపులకు స్వస్తి చెప్పాలన్నారు. అందరు సమిష్టిగా వుంటూ ఒకే నాయకత్వంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. కావలిలో జనసేన మూడు గ్రూపులుగా వుండటం ఏ మాత్రం బాగులేదన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో వుండాలని భగవంతుడిని కోరుకుంటున్నానన్నారు. అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబునాయుడుతో కలిసి రాష్ట్రాన్ని దేశంలోనే అత్యున్నత స్థానంలో నిలపాలని ఎమ్మెల్యే దగుమాటి కోరారు. రానున్న పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఒకే నాయకత్వం కింద జరపాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో జనసేన జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆలా శ్రీనాథ్,జనసేన పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయివిఠల్, రిషికేష్, తిరుమలశెట్టి సుధీర్, టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎయంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, పోతుగంటి అలేఖ్య, పద్మావతి శ్రీదేవి, అక్కిలిగుంట సూర్యప్రకాష్, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**సైదాపురం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సైదాపురం మండలంలో పలు గ్రామాల్లో జనసేన నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. సైదాపురంలోని బస్టాండ్ ప్రాంతంలో జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ అభిమాని కనుపూరు సునీల్ ఆధ్వర్యంలో అభిమానులు కేక్‌ను కట్ చేస్తూ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పవన్, ప్రశాంత్‌రాయ్, వినయ్‌సాయి, హరీష్‌రాజు, సింగా, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యువత పవన్ కళ్యాణ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



**కోవూరు,సెప్టంబరు2, ప్రభాతవార్త** ఎంతో ఉన్నత అశయం కలిగి పేదలకు మంచి చేయాలనే తపనతో డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ రాజకీయలలోకి వచ్చారని ఆయనను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కోవూరు ఎమ్మేల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయితీ నేతాజి నగర్‌లో సోమవారం డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకోని జనసేన కోవూరు నియోజకవర్గం నాయకులు సిహెచ్ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిర కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గోన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్‌కు ఆయన శాఖల పట్ట వున్న పరిజ్ఞానం చూసి తమకు ఎంతఓ సంతోషంగా వుందన్నారు. జనసేన అంటేనే అందరూ యవకులేనని ఇటీవల జరిగిన ఎన్నికలలో నా విజయం పట్ల జనసైనికులు చేసిన కృషి మరువలేనిదన్నారు. ఇటీవల తాము పవన్ కళ్యాణ్‌ను స్వయంగా కలసినప్పుడు నెల్లూరులో తమకు ఇంత మంది యువత అభిమానులు వున్నారనే చేప్పడం తమకెంతో ఆనందంగా వుందన్నారు. దూరదృష్టి వున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు సేవ చేయాలనే తపనతో వున్న డిప్యూటీ సియం వపన్ కళ్యాణ్ సారధ్యంలో అంధ్రప్రదేశ్ అన్ని రంగాలలో ముందుకు సాగుతుందని ఆమె పేర్కోన్నారు. జనసైనికులు ఇటువంటి మంచి సామాజిక కార్యక్రమాలు చేపట్టడం ఇతరులకు స్పూర్తిధాయకమాన్నరు. అంతకుముందు ఆమెకు పడుగుపాడు ఊరి పోలిమేరల నుండి జనసేన,బిజేపి,టిడిపి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతించారు. ఈ సందర్బంగా ఆమెకు శాలువా కప్పి జనసేన నేత సిహెచ్ శ్రీనివాసుల రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన నాయకులు సుజయ్ బాబు, మండల పార్టీ ఆద్యక్షుడు ఆల్తాఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మున్వర్, యంపీపీ టి.పార్వతి, గ్రామ సర్పంచ్‌లు రాజగోపాల్ రెడ్డి, వై.విజయ, మండల పార్టీ ఆద్యక్షుడు మల్లా రెడ్డి, జమ్మేటి పెంచలయ్య, సుగుణమ్మ, శ్రీనివాసులు, గోపి, బిజేపి నాయకులు సుబ్బారావు, తదితరులున్నారు.

# భావితరాల నాయకుడు పవన్ కళ్యాణ్ ఎంపీ వేమిరెడ్డి



**ఇందుకూరుపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త** భావితరాల నాయకుడు పవన్ కళ్యాణ్ అని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గంగపట్నం గ్రామంలో సోమవారం నెల్లూరు జిల్లా పవన్ కళ్యాణ్ యువత అధ్యక్షులు గుడి హరికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కొనిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలకు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కొవ్వూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొని మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం 1000 కేజీలతో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ పవన్ కళ్యాణన ఎంతో నిబద్దత కలిగిన నాయకుడని తనకు కేటాయించిన మంత్రిత్వ శాఖలను అధ్యయనం చేసి ప్రజలకు సేవ చేయాలని తపనతో ముందుకు సాగుతున్నాడని తెలిపారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలని ఎంతో కృషి చేస్తున్నాడని అన్నారు. యువ నాయకుడు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ దంపతులు, పోలుబోయిన రూప్‌కుమార్ యాదవ్, కోడూరు కమలాకర్‌రెడ్డి, రావెళ్ల వీరేంద్ర నాయుడు, కందుకూరు సుధాకర్‌రెడ్డి, బొద్దుకూరు సుధాకర్, బీజేపీ నాయకులు కైలాసం శ్రీనివాసులురెడ్డి అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఉపముఖ్యమంత్రి పవన్ జన్మదిన వేడుకలు



**నెల్లూరు,సెప్టెంబరు2 ప్రభాతవార్త-విద్య** రాష్ట్ర ఉపముఖ్య మంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదినోత్స వాన్ని సోమ వారం జిల్లా జనసేన పార్టీ కార్యా యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఇందులో బాంగా ఆ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి ఆజయ్ ఆధ్వర్యంలో భారీ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్,హ్యాట్రిక్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు ముఖ్యఅతిధులుగా పాల్గొని రిబ్బన్ కట్‌చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతు డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకల సందర్భంగా సేవా కార్యక్రమాలను నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రామలను చేపడూతూ వారి అభిమాన తారల పై అభిమాన్ని చాటుకోవటం స్పూర్తి దాయకమన్నారు. అభిమానులను కేవలం సినిమా ధియేటర్స్‌కే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాల్లో కూడా బాగ్వాములనుచేసి వారిని చైతన్య వంతులను చేసిన ఘనత మెగా కుటుంబానికే దక్కుతుందన్నారు. జనసేన పార్టీ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ మాట్లాడుతు జనసేనాని జన్మదినోత్సవం సందర్బంగా గత నాలుగు రోజులుగా సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో బాగంగా తోలిరోజు అమ్మవారి ఆలయంలో ప్రత్యేకపూజలుర, రెండవ రోజు మెక్కల పంపిణీ, మూడవ రోజు వైద్యశిబిరం, ఆర్గాన్ డోనేషన్‌పై అవగాహన, రక్తదాన శిబిరాలను నిర్వహించామన్నారు. జిల్లా కార్యాలయం ఆధ్వర్యంలో అధినేత జన్మదినోత్స వ వేడుకలను విజవంతం చేసేందుకు కృషిచేసిన అందరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టి అధినేత ఆశయసాదనకు కృషిచేస్తామన్నారు. అనంతరం చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ వెంకటకృష్ణ, కీళ్ళ ఎముక్కుల డాక్ట్ర్ రామానాయుడు, గర్భకోశ వ్యాధి నిపుణులు డాక్టర్ రేష్మ, సుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ శ్రీనివాసరాజు హృదయవ్యాది నిపుణులు, డాక్టర్ ముని జనరల్ మెడిసిన్ వైద్యులు రోగులను పరీక్షించి పందులను పంపిణీ చేశారు. అలాగే జిల్లా కోర్ కమిటి సభ్యులు నూనెమల్లికార్జున యాదవ్ పార్టీ అభివృద్ధి కోసం లక్ష రూపాయలను విరాలంగా అందించారు. ఈకార్యక్రమంలో ఆపార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శి గునుకుల కిషోర్, పావుజెన్ని చంద్రశేఖర్‌రెడ్డి, ఏటూరి రవికుమార్, శ్రీరాం, జమీర్, గుర్రం కిషోర్‌బాబు, ప్రసాద్‌యాదవ్, కృష్ణారెడ్డి, ప్రశాంత్‌గౌడ్, మురళీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 1000 కేజీల కేకుతో జనసేనాని పవన్ జన్మదిన వేడుకలు



**నెల్లూరు,సెప్టెంబరు2 ప్రభాతవార్త విద్య** నెల్లూరు జిల్లా పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం అధ్యక్షులు గుడి హరిరెడ్డి, పెనుమల్లి రాజశేఖర్‌ఆధ్వ ర్యంలో నెల్లూరుజిల్లా గంగపట్నం గ్రామంలో జనసేన అధినేత,రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘ నంగా నిర్వహించారు. ఇందులో భాగంగా 1000కేజీల(టన్ను) భారీ బరువున్న కేకున్‌కట్ చేసి వారి ఆనందాన్ని చాటుకున్నారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా 500మందికి పైగా అభిమానులు స్వచందంగా పాల్గొన్ని రక్తదానం చేశారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిధులుగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు పాల్గొని కేక్‌ను కట్‌చేశారు. రానున్న రోజుల్లో పవన్ అభిమానులు మిరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని వారు కోరారు. తెలుగుదేశం నాయకులు రూప్‌కుమార్‌యాదవ్, సన్నా రవీంద్రారెడ్డి,ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.